

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక


అవినీతి అంతం – మా పంతం



కరీంనగర్ | సంపుటి : 01 | సంచిక : 289 | శుక్రవారం, నవంబర్ 06 2026 , | పేజీలు - 8 | వెల : 2/- | epaper.jordar.com

తెలంగాణ వ్యవసాయ శాఖ సంచాలకుల కార్యాలయంలో ప్రక్షాళన ఎప్పుడు?

- ఏళ్ల తరబడి ఒకే స్థానంలో అధికారులు.. పరిపాలనపై తీవ్ర ప్రభావం!
- విజిలెన్స్ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న అధికారుల పనితీరుపై సమీక్ష జరపాలి
- సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త రమ్యకృష్ణ



(హైదరాబాద్: జోర్దార్ అగ్రికల్చర్ ప్రతినిధి)

వ్యవసాయ శాఖలో పరిపాలనా పారదర్శకత, అధికారుల జవాబుదారీతనం, విధుల నిర్వహణపై మరోసారి చర్చ మొదలైంది. వ్యవసాయ శాఖ సంచాలకుల కార్యాలయంలో ఏళ్ల తరబడి ఒకే స్థానాల్లో కొనసాగుతున్న అధికారుల వ్యవహారంపై సామాజిక కార్యకర్త రమ్యకృష్ణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి కార్యాలయానికి (జమీ) ఫిర్యాదు చేశారు.

ఏళ్ల తరబడి ఒకే స్థానంలో విధులు నిర్వహిస్తే ఎలా?

ప్రభుత్వ శాఖల్లో అధికారుల బదిలీలు, విధుల మార్పులు పరిపాలనలో సహజమైన ప్రక్రియలు. ఒకే స్థానంలో సుదీర్ఘకాలం కొనసాగడం వల్ల కార్యాలయాల్లో కొత్త విధానాల అమలు, పనుల వేగం, పారదర్శకత వంటి అంశాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా కీలకమైన బాధ్యతలు నిర్వహించే అధికారులు ఒకే స్థానంలో సంవత్సరాల తరబడి కొనసాగుతున్నప్పుడు వారి పనితీరుపై సమీక్ష అవసరమవుతుంది.

విజిలెన్స్ వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి అవసరం

వ్యవసాయ శాఖ సంచాలకుల కార్యాలయంలో విజిలెన్స్ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న అధికారుల విధులు, బాధ్యతలు, పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని రమ్యకృష్ణ కోరినట్లు తెలిపారు. విజిలెన్స్ విభాగం ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతను పెంపొందించడం, అవకతవకలను గుర్తించడం, బాధ్యతాయుత మైన పరిపాలనకు తోడ్పడడం వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తుంది. అలాంటి విభాగంలో పనిచేసే అధికారుల పనితీరు కూడా నిరంతర సమీక్షకు లోబడి ఉండాలి.

బదిలీల విధానం అమలు చేయాలి

ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక స్థానాల్లో పనిచేసే అధికారులు ఒకే చోట దీర్ఘకాలం కొనసాగకుండా నిబంధనలకు అనుగుణంగా రొటేషన్ విధానం అమలు చేయాలని ఫిర్యాదులో కోరినట్లు సమాచారం. దీర్ఘకాలంగా ఒకే స్థానంలో కొనసాగుతున్న అధికారుల జాబితాను పరిశీలించి, వారి సర్వీస్ రికార్డులు, విధుల నిర్వహణ, పనితీరును సమీక్షించాలని సూచించారు.

రైతులకు అందాల్సిన సేవల్లో జాప్యం ఎందుకు?

వ్యవసాయ శాఖ అనేది నేరుగా రైతులతో సంబంధం ఉన్న కీలకమైన ప్రభుత్వ శాఖ. విత్తనాలు, ఎరువులు, పంటల పరిస్థితి, ప్రభుత్వ పథకాలు, రైతుల సమస్యలు వంటి అనేక అంశాలపై ఈ శాఖకు బాధ్యత ఉంది. ఉన్నతస్థాయి కార్యాలయాల్లోనే పరిపాలనా వ్యవహారాలు నిలిచిపోతే క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. అందువల్ల కార్యాలయాల పనితీరు మెరుగుపడటం అత్యంత అవసరం.

సీఎంఓ స్పందనపై ఆసక్తి

వ్యవసాయ శాఖ సంచాలకుల కార్యాలయంలో ఏళ్ల తరబడి ఒకే స్థానాల్లో కొనసాగుతున్న అధికారుల వివరాలను సేకరించి, వారి విధుల నిర్వహణపై సమగ్ర విచారణ జరపాలని రమ్యకృష్ణ కోరినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదులో లేవనెత్తిన అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయాన్ని అభ్యర్థించారు.ప్రభుత్వ శాఖల్లో పదవులు, హోదాలు మాత్రమే కాకుండా వాటికి అనుగుణంగా బాధ్యతలు, జవాబుదారీతనం కూడా ఉండాలి. అధికారుల పనితీరుపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి, పరిపాలనలోపారదర్శకతను పెంపొందించాల్సిన అవసరం ఉంది. అధికారులు ప్రజాసేవ కోసం ఉన్నారా? లేక పోస్టులకే ఎల? అనే ప్రశ్నకు సమాధానం వారి పనితీరే చెప్పాలి. వ్యవసాయ శాఖ సంచాలకుల కార్యాలయంలో ప్రక్షా ళన దిశగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

ఉపాధి శిక్షణ శాఖలో బదిలీల బాగోతం.. అధికారులకు ఒక రూల్.. ఉద్యోగులకు మరో రూలా?

- 15 నుంచి 25 ఏళ్లుగా హైదరాబాద్‌లోనే కొనసాగుతున్న పలువురు అధికారులు.
- ఐదేళ్లు దాటితే బదిలీ చేయాలన్న నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదని ఆరోపణలు.
- 2024, 2026 బదిలీల్లోనూ హైదరాబాద్‌లో తిష్ట వేసిన అధికారులకు స్థానచలనం లేదని ఫిర్యాదు.
- ఇంటి అద్దె భత్యం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా 24 శాతం హెచ్ఆర్ఏ పొందుతున్నారంటూ ఆరోపణలు.
- అక్రమ నియామకాలు, పదోన్నతులు, బదిలీలపై విచారణ జరపాలని సీఎం రేవంత్‌రెడ్డికి సామాజికవేత్త రమ్యకృష్ణ ఫిర్యాదు. నవంబర్ 20లోగా చర్యలు లేకుంటే ఆందోళనకు హెచ్చరిక.



హైదరాబాద్ జోర్దార్ నిఘా విభాగం

1. నిబంధనలు కాగితాలకే పరిమితం

తెలంగాణలో పారిశ్రామిక శిక్షణ, ఉపాధి శాఖలో బదిలీ నిబంధనలు పూర్తిగా తూట్లు పడ్డాయి. ఏ ఉద్యోగి అయినా ఒకే చోట ఐదు సంవత్సరాలు పనిచేస్తే వెంటనే స్థానికేతర ప్రాంతానికి వెళ్ళాలని నియమం ఉంది. కానీ ఈ నియమాన్ని శాఖ ఉన్నతాధికారులు ఎందుకు పాటించడం లేదో ఎవరికీ అర్థం కావడం లేదు.

2. గ్రేటర్ హైదరాబాద్ అంతా ఒకే కేంద్రం

గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడ పనిచేసినా అది ఒకే కేంద్రంగా లెక్కిస్తారని నిబంధన చెబుతోంది. అంటే ఈ పరిధిలో వివిధ ప్రాంతాలకు మారినా అది బదిలీ కిందకు రాదు. అయినా ఈ నిబంధనను అడ్డుపెట్టుకుని కొందరు తమ సేవా కాలమంతా నగరంలోనే గడుపుతున్నారు. మిగిలిన ఉద్యోగులను మాత్రం మారుమూల పల్లెటూర్లకు పంపిస్తున్నారు.

3. పదిహేను నుంచి పాతిక సంవత్సరాలుగా ఒకే చోట

కొందరు పదిహేను సంవత్సరాలు, మరికొందరు పద్దెనిమిది సంవత్సరాలు, ఇంకొందరు పాతిక సంవత్సరాల పాటు బదిలీ కాకుండా అక్రమంగా హైదరాబాద్ లోనే ఉంటున్నారు. వారి జాబితా హైదరాబాద్ లోని అధికారుల దగ్గరే ఉంది. అయినా చర్యలు లేవు.

4. పద్దెనిమిది సంవత్సరాలుగా కదలని ప్రాంతీయ కార్యాలయ అధికారి

ఒక ప్రధానాచార్యుడు ప్రాంతీయ ఉప సంచాలక కార్యాలయంలో పర్యవేక్షకుడిగా ఉంటూ, పరిపాలన అధికారిగా ఉంటూ, ప్రధానాచార్య బాధ్యతలు కూడా నిర్వహిస్తూ పద్దెనిమిది సంవత్సరాలుగా హైదరాబాద్ ను వదిలిపెట్టడం లేదు. ఇక్కడ పనిచేసిన వారందరినీ ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు పంపాల్సి ఉండగా, ఈయన మాత్రం అక్కడే కొనసాగుతున్నారు.

5. రాష్ట్ర కార్యాలయంలో తిష్ట వేసిన పదుల సంఖ్యలో అధికారులు

రెండు వేల రెండు సంవత్సరం నుంచి ఇప్పటి వరకు పది మంది సాంకేతిక అధికారులు, మరో ఎనిమిది మంది ప్రధానాచార్య స్థాయి అధికారులు, మరో ఆరుగురు సంఘ నాయకుల పేరిట తెలంగాణ ఉపాధి శిక్షణ రాష్ట్ర కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో సంఘాలకు గుర్తింపు లేకున్నా అధికారులను మభ్యపెట్టి పద్దెనిమిది నుంచి పాతిక సంవత్సరాలుగా హైదరాబాద్ నగరాన్ని దాటని పన్నెండు మంది సాంకేతిక అధికారులు, మరో పది మంది రాష్ట్ర అధికారులు, ప్రధానాచార్యులు ఉన్నారు.

6. ఇంటి అద్దె భత్యం పేరుతో అక్రమ వసూలు

సాధారణంగా ఇంటి అద్దె భత్యం పదకొండు లేదా పదిహేడు శాతం ఉంటుంది. మారుమూల గ్రామాల్లో అయితే పదకొండు శాతం మాత్రమే వస్తుంది. కానీ ఇక్కడ ఉన్నవారు ప్రతి నెల ఇరవై నాలుగు శాతం ఇంటి అద్దె భత్యాన్ని అక్రమంగా పొందుతున్నారు. మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎక్కువ భత్యం వచ్చే ప్రాంతానికి వచ్చే అవకాశం ఎందుకు లేదని ప్రశ్నిస్తున్నారు.

7. రెండు వేల ఇరవై నాలుగు, రెండు వేల ఇరవై ఆరు బదిలీల్లో కూడా తప్పించుకున్నారు

రెండు వేల ఇరవై నాలుగు, రెండు వేల ఇరవై ఆరు సంవత్సరాల బదిలీల్లో కూడా ఈ హైదరాబాద్ తిష్ట అధికారులు బదిలీ వేటును తప్పించుకున్నారు. రాష్ట్ర స్థాయి అధికారులను తప్పుదోవ పట్టించి, ప్రభుత్వ ఉత్తర్వులకు వక్ర భాష్యం చెప్పి కొందరు పెద్దలు ఇంకా హైదరాబాద్ లోనే కొనసాగుతున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక శిక్షణ కేంద్రాల పరువు పోతోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

8. అక్రమ తాత్కాలిక నియామకాలు, పదోన్నతులు, బదిలీలు

తెలంగాణ పారిశ్రామిక శిక్షణ, ఉపాధి శాఖలో పాతిక సంవత్సరాలుగా కొందరు ప్రధానాచార్యులు, రాష్ట్ర స్థాయి అధికారులు, కొందరు సాంకేతిక అధికారులు తెలంగాణ ప్రభుత్వ బదిలీ నిబంధనలను పాటించడం లేదు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న అక్రమ తాత్కాలిక నియామకాలు, అక్రమ పదోన్నతులు, అక్రమ బదిలీలు, అక్రమ విధి సెలవుల మీద వెంటనే పనిలో ఉన్న న్యాయమూర్తితో విచారణ జరిపించాలని సామాజికవేత్త రమ్యకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.

9. నవంబర్ ఇరవై లోగా రద్దు చేయకుంటే ఆందోళన


నవంబర్ నెల ఇరవైవ తేదీ లోగా ఐదు సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అక్రమ తాత్కాలిక నియామకాలు, అక్రమ పదోన్నతులు, అక్రమ బదిలీలు, అక్రమ దీర్ఘకాల నిలకడలను వెంటనే రద్దు చేయాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. లేకుంటే నీడలా హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

10. ప్రశ్న – పల్లె ఉద్యోగులకే నిబంధనలా?

హైదరాబాద్ లో జీవితాంతం గడిపే వారికి ఒక న్యాయం, మారుమూల గ్రామాల్లో పనిచేసే వారికి మరో న్యాయమా? బదిలీ నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలి. లేకుంటే ఈ శాఖలో నమ్మకం పూర్తిగా పోతుందని ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

వసూళ్ల పర్వం: "డబ్బులు పాయే.. పరువు పాయే!".. కరీంనగర్ రైస్ మిల్లర్లలో గుసగుసలు!

- విజిలెన్స్ తనిఖీల పేరుతో లక్షల వసూళ్లు..ఉన్నతాధికారుల పేరుతో దందా
- కమిషనర్ సీరియస్ యాక్షన్‌తో బెడిసికొట్టిన పాచికలు.. లబోదిబోమంటున్న మిల్లర్లు



కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి

జిల్లాలో సివిల్ సప్లై కార్పొరేషన్ మరియు రైస్ మిల్ ఇండస్ట్రీ కేంద్రంగా సాగుతున్న అక్రమ వసూళ్ల పర్వం ప్రస్తుతం కలకలం రేపుతోంది. రైస్ మిల్ అసోసియేషన్‌లో ఓ చిన్న పదవిలో ఉన్న కొందరు నాయకులు, అధికారుల మామూళ్ల పేరుతో తెరవెనుక సాగిస్తున్న దందా ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నిసార్లు కథనాలు వచ్చినా, ఎంతటి ప్రచారం జరిగినా అధికారుల్లోనూ, కొందరు మిల్లర్ సంఘం నేతల్లోనూ మార్పు రాకపోవడం గమనార్హం.

విజిలెన్స్ భయం చూపి.. లక్షల వసూళ్లు!

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు జరగకుండా ఆపుతామంటూ అసోసియేషన్‌కు చెందిన సదరు నాయకుడు మిల్లర్ల వద్దకు రాయబారాలు నడిపినట్లు తెలుస్తోంది. "మీ మిల్లుల్లో తనిఖీలు జరగకుండా సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ ఉన్నత అధికారుల వరకు అందరికీ మామూళ్లు ముట్టజెప్పాలి, హోదాలో ఉన్న పెద్ద అధికారులకూ ముట్టజెప్పాల్సి ఉంటుంది" అంటూ నమ్మబలికి పెద్ద ఎత్తున లక్షలాది రూపాయలు వసూలు చేసినట్లు మిల్లర్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

బెడిసికొట్టిన పాచికలు.. నిరాశలో మిల్లర్లు

ఉన్నతాధికారులకు డబ్బులు ఇస్తే తనిఖీల నుంచి మినహాయింపు లభిస్తుందని ఆశపడిన మిల్లర్లు సదరు నేత చేతిలో భారీగానే సమర్పించుకున్నారు. అయితే, రాష్ట్రస్థాయి సివిల్ సప్లై కమిషనర్ గారు ఎంతో కఠినంగా వ్యవహరిస్తూ, అవినీతిపై సీరియస్ యాక్షన్ తీసుకోవడంతో సదరు నేత వేసిన పాచికలన్నీ పూర్తిగా ఉల్టా పడ్డాయి. ఎన్ని లక్షలు చేతులు మారినా, కమిషనర్ చేపట్టిన కఠిన చర్యల ముందు ఎవరి సిఫారసులు, వసూళ్లు పనిచేయలేదు.దీంతో డబ్బులు ఇచ్చినప్పటికీ తనిఖీలు ఆగకపోవడంతో మిల్లర్లు ప్రస్తుతం "డబ్బులు పాయే.. పరువు పాయే!" అంటూ లబోదిబోమంటున్నారు. తాము అప్పులు చేసి మరీ సమర్పించుకున్న సొమ్ము బూడిదలో పోసిన పన్నీరు కావడంతో ఆ నేత తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

చిలికి చిలికి గాలివానయ్యే అవకాశం..

అధికారుల పేరిట సాగిన ఈ వసూళ్ల పర్వం ప్రస్తుతం కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్ల వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. బాధితులుగా ఉన్న మిల్లర్లు లోలోపల రగులుతుండటంతో, రానున్న రోజుల్లో ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానలా మారి పెద్ద దుమారమే రేపే అవకాశం ఉందన్న వినిపిస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా నడుస్తున్న ఈ మామూళ్ల సంస్కృతికి తెరదించేలా ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపితేనే అసలు నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

తెలంగాణలో తొమ్మిది జిల్లాలకు నోడల్ ఇంటర్ అధికారుల నియామకం

- తొమ్మిది మంది ప్రిన్సిపాళ్లకు డీఐఈఓలుగా పదోన్నతి
- ఉత్తర్వులు జారీ చేసిన ఇంటర్ బోర్డు కార్యదర్శి అభిలాష్
- నియామకాలపై హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాళ్లు
- సీఎం రేవంత్ రెడ్డి, కార్యదర్శికి కృతజ్ఞతలు

హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలకు కొత్త జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులను (డీఐఈఓ) ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ప్రిన్సిపాళ్లుగా పనిచేస్తున్న తుకారాం (నిజామాబాద్), ఎన్. విజయకుమారి (మహబూబాబాద్), జి. మాధవి (సంగారెడ్డి), ఆర్. శైలజ (రాజన్న సిరిసిల్ల), ఛి. మధర్ (మంచిర్యాల), కె. మాధవరావు (సిద్దిపేట), ఎన్. వీరేందర్ (జనగామ), ఎండీ. కైసర్ పాషా (ఆదిలాబాద్), ఆర్. రవిలయ (వనపర్తి)లను డీఐఈఓలుగా నియమిస్తూ ఇంటర్ బోర్డు కార్యదర్శి అభిలాష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలపై ప్రిన్సి పాళ్లు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంటర్ బోర్డు కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్



హైదరాబాద్: హైదరాబాద్ లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నెల రోజుల గడువు ఇస్తున్నామని, లేదంటే తమ పార్టీ కార్య కర్తలే అక్రమ కట్టడాలకు 'రెడ్ మార్క్' వేస్తా రని హెచ్చరించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికా

సంపాదకీయం

ఓటరు జాబితాల సవరణపై కాంగ్రెస్ - బీజేపీ సమరం!


ఎస్ఐఆర్ చుట్టూ ముదురుతున్న రాజకీయ వివాదం.. ఓటు హక్కుకు ముప్పు అంటున్న విపక్షాలు.. అక్రమ ఓట్ల తొలగింపునకు అడ్డుకట్ట వేయాలంటున్న బీజేపీ.. ఎన్నికల సంఘం పారదర్శకతపై దేశవ్యాప్తంగా చర్చ



భారత ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ఈ హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. అలాంటి ఓటు హక్కుకు సంబంధించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఓటరు జాబితాలను ప్రక్షాళన చేయడం ద్వారా నకిలీ, మరణించిన, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లను తొలగించాలన్నది ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రక్రియ ఉద్దేశం. అయితే ఈ ప్రక్రియ అమలులో పారదర్శకత లోపిస్తోందని, అర్హులైన ఓటర్ల పేర్లు కూడా తొలగిపోయే ప్రమాదం ఉందని కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు ఓటరు జాబితాల ప్రక్షాళనను వ్యతిరేకించడం ద్వారా అక్రమ ఓట్లకు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని బీజేపీ విమర్శిస్తోంది. దీంతో ఓటరు జాబితాల సవరణ అంశం పరిపాలనా ప్రక్రియ నుంచి రాజకీయ పార్టీల మధ్య ప్రధాన పోరాటంగా మారింది. **ఓటరు జాబితాల సవరణపై రాజకీయ రగడ.. కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ** ఎస్ఐఆర్‌పై ఆరోపణలు, ప్రత్యారోపణలు.. ఢిల్లీలో కాంగ్రెస్ కూటమి, హైదరాబాద్‌లో బీజేపీ బలప్రదర్శన.. ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయతపై ప్రశ్నలు.. ప్రసంగాలు కాదు, ఆచరణలోనే నిజాయితీ నిరూపించుకోవాలంటున్న ప్రజలుభారత ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, ఓటు హక్కు అత్యంత కీలకమైన అంశాలు. ప్రజలు తమ పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. అలాంటి ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు దేశ రాజకీయాల్లో పెను వివాదానికి కేంద్రబిందువుగా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఓటరు జాబితాల్లో అక్రమాలు జరుగుతున్నాయని, అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తుండగా, బీజేపీ మాత్రం అక్రమ ఓట్లు, నకిలీ ఓటర్లను తొలగించడాన్ని వ్యతిరేకించడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని విమర్శిస్తోంది. ఈ వివాదం నేపథ్యంలో నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు, నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ భారీ ర్యాలీలు నిర్వహించాయి. అయితే ఈ ప్రదర్శనల వల్ల ప్రజలకు కొత్తగా తెలిసిన విషయాలేమిటి? సమస్య పరిష్కారానికి రాజకీయ పార్టీలు చూపిస్తున్న చిత్తశుద్ధి ఎంత? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. **ర్యాలీలతో సమస్యకు పరిష్కారం లభిస్తుందా?** ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉంటుంది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ప్రతిపక్షాల బాధ్యత. అదే సమయంలో అధికారంలో ఉన్న పార్టీలు విమర్శలకు సమాధానం చెప్పాలి. కానీ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం, భారీ ర్యాలీలు నిర్వహించడం, ప్రత్యర్థులను దూషించడం వల్ల సమస్యకు పరిష్కారం లభించదు. ఢిల్లీలో 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్' నినాదంతో కాంగ్రెస్ కూటమి నిరసన తెలపగా, హైదరాబాద్‌లో 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అరాచకత్వాన్ని తరిమికొట్టండి' అంటూ బీజేపీ సభ నిర్వహించింది. రెండు పార్టీలూ తమ వాదనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించాయి. అయితే ర్యాలీల వల్ల నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు, ప్రజలకు అసౌకర్యం తప్ప అసలు సమస్యపై స్పష్టత ఎంతవరకు వచ్చిందన్నది ఆలోచించాల్సిన విషయం. ప్రజలకు కావాల్సింది రాజకీయ నాయకుల ప్రసంగాలు కాదు.. తమ ఓటు హక్కుకు భరోసా. **13 కోట్ల ఓట్ల తొలగింపు.. నిజానిజాలు తేలాలి** దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో సుమారు 13 కోట్ల ఓట్లు తొలగించారన్నది విపక్షాల ప్రధాన ఆరోపణ. అయితే తొలగించిన ఓట్లన్నీ అర్హులైన భారత పౌరులవే అని భావించడం సరికాదు. మరణించిన వ్యక్తులు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నవారు, అర్హత లేని వ్యక్తుల పేర్లు కూడా ఓటరు జాబితాల్లో ఉండే అవకాశం ఉంది. అలాంటి పేర్లను తొలగించడం ఎన్నికల ప్రక్రియలో అవసరమైన చర్యే. అయితే ఆ పేర్ల తొలగింపు పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కును కూడా తొలగిస్తే అది తీవ్రమైన తప్పిదం అవుతుంది. ముఖ్యంగా చిన్నచిన్న సాంకేతిక కారణాలు చూపి, సరైన విచారణ లేకుండా ఓటర్ల పేర్లు తొలగించారనే ఆరోపణలు వస్తున్నప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. తొలగించిన మొత్తం పేర్లలో ఎంతమంది అనర్హులు? ఎంతమంది అర్హులైన ఓటర్లు? ఏ కారణాలతో పేర్లు తొలగించారు? అనే వివరాలను ఎన్నికల సంఘం స్పష్టంగా వెల్లడించాలి. అప్పుడే ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు తెరపడుతుంది. **ఎన్నికల సంఘం బాధ్యత ఏమిటి?** ఎన్నికల నిర్వహణలో భారత ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన రాజ్యాంగ సంస్థ. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగడం, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం దాని ప్రాథమిక బాధ్యత. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర విపక్షాలు నిర్దిష్టమైన ఆరోపణలు చేస్తున్నప్పుడు వాటికి ఎన్నికల సంఘమే స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతలు ఎన్నికల సంఘం తరఫున వాదనలు వినిపించడం కంటే, ఆ సంస్థ తనంతట తానుగా ప్రజలకు వివరణ ఇవ్వడం ముఖ్యం. రాజ్యాంగ సంస్థల స్వతంత్రతపై ప్రజలకు ఎలాంటి సందేహాలు రాకుండా వ్యవహరించాల్సిన బాధ్యత వాటిపై ఉంది. ఎన్నికల సంఘం నిర్ణయాలు నిష్పక్షపాతంగా ఉన్నాయని ప్రజలు నమ్మినప్పుడే ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం బలపడుతుంది. విమర్శలు వచ్చిన ప్రతిసారీ రాజకీయ నాయకులు ఎదురుదాడికి దిగడం కంటే, వాస్తవాలను వెల్లడించడం ద్వారా అనుమానాలను నివృత్తి చేయడం సముచితం. **సుప్రీంకోర్టు జోక్యం.. అర్హులైన ఓటర్లకు న్యాయం జరగాలి** ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివాదం ఇప్పటికే సుప్రీంకోర్టు పరిధిలోకి వెళ్లింది. అర్హులైన ఓటర్లు తమ పేర్లు జాబితాల నుంచి తొలగిపోయాయని భావిస్తే, అలాంటి వారిని గుర్తించి న్యాయస్థానం దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది. కేవలం రాజకీయ వేదికలపై ఆరోపణలు చేయడం వల్ల ఉపయోగం ఉండదు. ఎవరి ఓటు హక్కు తొలగిపోయింది? ఏ కారణంతో తొలగించారు? సంబంధిత వ్యక్తి అర్హత కలిగిన పౌరుడేనా? అధికారుల విచారణలో ఎక్కడ లోపం జరిగింది? వంటి అంశాలకు ఆధారాలు సమర్పించాలి. అర్హులైన ఓటర్లను గుర్తించి న్యాయస్థానం ముందు నిలబెట్టాలని సుప్రీంకోర్టు సూచించిన నేపథ్యంలో కాంగ్రెస్ సహా విపక్షాలు ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలి. ఆరోపణలను నిరూపించే బాధ్యతను విస్మరించి కేవలం రాజకీయ ప్రసంగాలకే పరిమితమైతే వాటి విశ్వసనీయత దెబ్బతింటుంది.

జోర్దార్ స్పర్శ్ ప్రకంపనలు రాష్ట్రవ్యాప్తం

- **జోర్దార్ కథనానికి స్పందన**
- **డైరెక్టర్ నవీన్ నికోలస్ ఎంక్వైరీ**
- **నివేదిక తయారీలో డీఈవో**



(కరీంనగర్ జోర్దార్ నిఘా బృందం)

స్పర్శ్ పేరుతో కరీంనగర్ జిల్లాలో జరుగుతున్న వ్యవహారం జోర్దార్ కథనంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ముందస్తు పేమెంట్ పేరుతో కమీషన్ బాగోతం జరుగుతుండగా అందులో విరమణ పొందిన ఒక గెజిటెడ్ హెడ్ మాస్టర్ పేరు గట్టిగా వినపడగా, అతడి వెనక జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఒక సెక్టోరల్ అధికారికి, ఇటీవల విరమణ పొందిన ఒక మండల విద్యాధికారికి భాగస్వామ్యం ఉన్నట్టుగా గుట్టు బయటపడింది. అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన గెజిటెడ్ హెడ్ మాస్టర్ల ముఠా ఇలాంటి పథకాన్ని రచించడం సిగ్గుచేటుగా కనపడుతుంది. నీతి నిజాయితీ విలువలకు ఆదర్శంగా ఉంటున్నామని చెప్పుకొని అవార్డులు అందుకున్న నాయకులు ఇందులో ఉండడం, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రముఖంగా ఉండే సెక్టోరల్ అధికారి ఇందులో వాటా కలిగి ఉండడం డబ్బు కోసం ఏమైనా చేయడానికి టీచర్లు ఇలాంటి తప్పుడు ఆలోచనలు చేయడం సమాజం ఎలాంటి గమనంలో ఉందో అర్థం అవుతుంది. మంచి సమాజాన్ని తీర్చి దిద్దవలసిన టీచర్లు చెడు సంస్కృతికి తెరతీయడం, విరమణ చెందితే ఎవరు ఏం చేయలేరని భావించడం, విలువలను వదిలేయడం, కార్యాలయంలో ఉన్న పలుకుబడిని అడ్డగోలుగా వాడుకోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నది.

విచారణకు నవీన్ నికోలస్ ఆదేశాలు

జోర్దార్ స్పందనతో ఉలిక్కిపడిన యంత్రాంగం ఈ అంశం మీద ఆరా తీయడమే కాకుండా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఈ అంశం మీద విచారించి పూర్తి ఆధారాలు ఇవ్వాలని డీఈవో తిరుపతి రావు గారిని ఒక లేఖ ద్వారా ఆదేశించారు. కలెక్టర్ గారు కూడా ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని విజిలెన్స్ విచారణకు పురమాయించినట్లుగా విశ్వసనీయ సమాచారం. రేపటి లోగా ఈ అంశాన్ని తేల్చాలని, బాధ్యులైన వారి మీద కేసులు నమోదు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. కార్యాలయంలో ఇలాంటి బాగోతాలకి ప్రణాళిక వేస్తున్న బాధ్యులపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని చూస్తున్నట్లుగా తెలిసింది. జోర్దార్ కథనాలతో ఈరోజు రాష్ట్రంలో సంచలనం మొదలైంది. వెంటనే ఈ బిల్లులు పాస్ కాకుండా ఆదేశాలు జారీ చేసే అవకాశాలు కనపడుతున్నాయి. వీరంతా ఇటీవల ఒక గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకొని ఈ బాగితానికి తెర తీసినట్లుగా, విచారిస్తే ఇందులో పెద్ద ముఠా ఉన్నట్లుగా అందరూ భావిస్తున్నారు.

అందుబాటులోకి రాని డీఈవో

డైరెక్టర్ గారి ఆదేశాల నేపథ్యంలో డీఈవో గారిని సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. ఇదే అంశంపై కలెక్టర్ గారితో సమావేశం జరిగినట్లుగా తెలుస్తుండగా, కార్యాలయంలోని ప్రత్యేక అధికారి దీన్ని సమసిపోయేటట్లుగా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లుగా తెలుస్తున్నది. ఇప్పటికే చాలా కాంప్లెక్స్ లలో ఈ బిల్లులు సమర్పించినందున అన్ని కాంప్లెక్స్ ల నుండి బిల్లులు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి తెప్పించాలని, దాని వెనక సూత్రధారులు మరియు పాత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని వాణిజ్య వర్తక సంఘం విజిలెన్స్ మరియు ఎసిబి అధికారులను కోరినట్లుగా తెలుస్తున్నది. ఏది ఏమైనా స్పర్శ్ పేరిట కరీంనగర్ లో జరుగుతున్న అక్రమాలను వెంటనే అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

పౌర సరఫరాల శాఖలో మరో భారీ కుంభకోణం..

దొడ్డు బియ్యం రీసైక్లింగ్ దందా బట్టబయలు!

- **మనుషులు తినేందుకు పనికిరాని బియ్యాన్ని రూ. 2,170 కే కొని దబుల్ రేటుకు ప్రభుత్వానికే విక్రయం**
- **ఉమ్మడి 3జిల్లాల టెండర్ దక్కించుకున్న మిల్లర్ అక్రమాలు**
- **ఉన్నతాధికారుల అండదండలతో సరిహద్దులు దాటినబియ్యం**
- **ఈ-వే బిల్లులు, లారీ నంబర్లు, గమ్యస్థానాల సమాచారం సేకరిస్తే అసలు విషయాలు బహిర్గతం**
- **సివిడి విచారణ జరిపితే వెలుగులోకి రానున్న పూర్తి అక్రమాలు**
- **ఎఫ్సీఐకి రా-రైస్ రూపంలో కట్టబెట్టే నట్లు భారీ మోసానికి తెర లేపినట్లు**
- **కేంద్ర మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న మిల్లర్లు**

(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరాల కార్పొరేషన్ఆధ్వర్యంలో జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తర్వాత, గోదాములలో మిగిలిపోయిన భారీ నిల్వల దొడ్డు బియ్యం విక్రయం పెద్ద ఎత్తున అక్రమాలకు దారితీసింది. గోదాముల్లో మిగిలిన ఈ దొడ్డు బియ్యాన్ని కార్పొరేషన్ వేలం ద్వారా విక్రయించగా, ఒకే రైస్ మిల్లర్ ఉమ్మడి మూడు జిల్లాలకు సంబంధించిన టెండర్ను దక్కించుకోవడం జరిగింది. ఈ టెండర్ దక్కించుకున్న మిల్లర్ భారీ స్థాయిలో రీసైక్లింగ్ దందా నడుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా బయటపడింది.

మనుషులు తినలేని బియ్యం.. డబుల్ రేటుకు ప్రభుత్వానికే అమ్మకం!

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలంలో మిగిలిపోయిన ఈ దొడ్డు బియ్యం నాణ్యత కోల్పోవడంతో ఇవి మానవాళి వినియోగానికి (మనుషులు తినడానికి) ఎంతమాత్రం పనికిరావు. కేవలం లిక్కర్ తయారీ, పశువుల దాణా లేదా ఇతర పారిశ్రామిక అవసరాల కోసం మాత్రమే వీటిని వినియోగించాల్సి ఉంది. అందుకే ఈ టెండర్లలో క్వింటాల్ బియ్యాన్ని కేవలం రూ. 2,170 చొప్పున టెండర్దారులు దక్కించుకున్నారు. అయితే, ఇలా తక్కువ ధరకు పొందిన బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, పాలిష్ పట్టి మళ్లీ రెట్టింపు ధరలకు (డబుల్ రేటుకు) ప్రభుత్వానికే అమ్మి భారీగా లాభపడేందుకు సదరు టెండర్దారుడు సిద్ధపడటం గమనార్హం.

అధికారుల అండదండలతో రీపాలిషింగ్ దందా..

నిబంధనల ప్రకారం టెండర్ ద్వారా దక్కిన బియ్యాన్ని, కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారుల అనుమతులు లేకుండానే జిల్లా డీఎం, డీఎస్పోల అనధికారిక అనుమతులు రీపాలిషింగ్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. అయితే, దీనిపై కొందరు ఫిర్యాదు చేయడంతో స్థానికంగా ఈ తతంగానికి పౌర సరఫరా అధికారులు కొంతమేర అడ్డుకట్ట వేసినట్లు తెలిసింది. అయినప్పటికీ, రాష్ట్ర కార్పొరేషన్లోని ఓ ముగ్గురు కీలక ఉన్నత అధికారుల అక్రమ ప్రమేయం, అండదండలతో ఈ దందా ఆగలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఈ బియ్యాన్ని నేరుగా రాష్ట్ర సరిహద్దులు దాటించి, పొరుగు ప్రాంతాల్లోని కొన్ని మిల్లర్ల గోదాములలో నిల్వ చేసి, మళ్లీ రీపాలిషింగ్ చేయిస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత తిరిగి తెలంగాణలోని కొన్ని మిల్లర్ల ద్వారా ఈ బియ్యాన్ని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు రా రైస్') కింద కట్టబెట్టే కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఈ-వే బిల్లుల వేట సాగితేనే నిజాలు బట్టబయలు!

ఈ భారీ రీసైక్లింగ్ కుంభకోణంలో అసలు సూత్రధారులు, పాత్రధారుల జాతకం బయటపడాలంటే రవాణా వివరాలపై పూర్తి స్థాయిలో శోధన జరగాల్సి ఉంది. టెండర్ ద్వారా బియ్యం గోదాముల నుండి తీసుకువెళ్లే సమయంలో జారీ చేసిన ఈ-వే బిల్లు (ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టాలి.

ఏ గోదాం నుండి బియ్యం ఎక్కడికి తరలించారు?
ఏ నంబరు గల లారీలు/వాహనాల్లో స్టాక్ లోడ్ చేశారు?
?లారీల్లో తీసుకెళ్లిన బియ్యం నిల్వల వివరాలు, వాటి తుది గమ్యస్థానం ఎక్కడి వరకు ఉంది?
సదరు రైస్ మిల్లర్ పర్చేస్ చేసిన బియ్యాన్ని తిరిగి ఎక్కడికి సప్లై చేశారు? ఎక్కడి నుండి ఎక్కడికి ఈ రవాణా సాగింది?
ఈ తరహా ఈ-వే బిల్లుల డేటా, వెహికల్ ట్రాకింగ్ మరియు రవాణా సమాచారాన్ని అధికారులు గనుక క్షుణ్ణంగా సేకరిస్తే, బియ్యం సరిహద్దులు దాటింది మొదలు రీపాలిషింగ్ జరిగి తిరిగి ఎఫ్సీఐ గోదాములకు చేరిన దాకా ప్రతీ లింకు స్పష్టంగా బయటపడుతుంది.

ఎఫ్సీఐకి కన్నం.. సిఐడి విచారణకు డిమాండ్!

ఈ భారీ టెండర్ను దక్కించుకున్న ప్రధాన రైస్ మిల్లర్తో పాటు ఆయన అనుచరులకు సంబంధించిన మిల్లర్లలో నిల్వ ఉన్న బియ్యంపై ఎఫ్సీఐ అధికారులు తక్షణమే శాంపిల్స్ సేకరించి విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాధనాన్ని, ప్రభుత్వ లక్ష్యాలను దెబ్బతీసేలా సాగుతున్న ఈ బియ్యం రీసైక్లింగ్ మోసంపై కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసేందుకు తోటి రైస్ మిల్లర్లు సన్నద్ధమవుతున్నారు.పౌర సరఫరా కార్పొరేషన్లో తిష్టవేసి చక్రం తిప్పుతున్న ఆ ముగ్గురు అవినీతి అధికారుల సహకారంతోనే ఈ తతంగం నడుస్తోందని మిల్లర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ ఇలాంటి అక్రమాలు పెరుగుతున్నాయని, కేసులు పెడుతున్నా నామమాత్రపు చర్యలు సరిపోవని వారు వాపోతున్నారు. సాధారణ విచారణలతో ఈ నెట్వర్క్ను ఛేదించడం సాధ్యం కాదని, వెంటనే ఈ కేసును సీఐడీ విచారణకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. సీఐడీ గనుక రవాణా రికార్డులు, ఈ-వే బిల్లులు, అధికారుల పాత్రపై లోతుగా విచారణ జరిపితే ఈ భారీ కుంభకోణంలో కొండను తవ్వి ఎలుకను పట్టడం కాకుండా, అసలు తిమింగలాలు బయటకు రావడం ఖాయం.

కఠిన చర్యలు తీసుకుంటేనే అడ్డుకట్ట..

?ఇలాంటి బరితెగింపు చర్యలకు పూర్తిగా చెక్ పెట్టాలంటే కేవలం క్షేత్రస్థాయి సిబ్బందిపై కాకుండా, ఈ అక్రమాలకు అండగా నిలుస్తున్న సదరు ఉన్నతాధికారులపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేసి చిత్తశుద్ధితో కఠిన చర్యలు తీసుకోవాలని మిల్లర్లు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రభుత్వ ఖజానాకు, ఎఫ్సీఐ నిల్వలకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

స్టార్టప్ ఇంక్యుబేటర్లే భవిష్యత్తు!

ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత ఎదగాలి ప్రతి విశ్వవిద్యాలయంలో ఇంక్యుబేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

భారతదేశంలో ఉన్నత విద్య, ముఖ్యంగా మేనేజ్మెంట్ విద్యకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఐఐటీలు, ఐఐఎంలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు ఏటా వేలాది మంది పట్టభద్రులను తయారు చేస్తున్నాయి. అయితే వీరిలో ఎంతమంది కొత్త వ్యాపారాలను ప్రారంభిస్తున్నారు? ఎంతమంది ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారు? అనే ప్రశ్నలు కీలకంగా మారుతున్నాయి. చదువు పూర్తయిన తర్వాత మంచి ఉద్యోగం, అధిక వేతనం, ఉన్నత హోదా కోరుకోవడం సహజమే. కానీ యువత ఉద్యోగార్థులుగానే కాకుండా ఉద్యోగ కల్పనదారులుగా ఎదగాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతం ఉద్యోగ రంగంలో పోటీ తీవ్రంగా పెరుగుతోంది. ఆటోమేషన్, కృత్రిమ మేధ వంటి సాంకేతిక మార్పులతో సంప్రదాయ ఉద్యోగాల స్వరూపం మారుతోంది. ఈ పరిస్థితుల్లో యువత కొత్త ఆలోచనలతో వ్యాపారాలను ప్రారంభించి ఉపాధి అవకాశాలను సృష్టించాలి. ఒక స్టార్టప్ విజయవంతమైతే వ్యవస్థాపకుడితో పాటు ఉద్యోగులు, సరఫరాదారులు, సాంకేతిక నిపుణులు, ఇతర సేవా సంస్థలకు కూడా ఉపాధి లభిస్తుంది. చిన్న ఆలోచన కూడా భవిష్యత్తులో పెద్ద పరిశ్రమగా ఎదిగే అవకాశం ఉంది.అయితే స్టార్టప్ ప్రారంభించడం అంత సులభం కాదు. పెట్టుబడులు, మార్కెట్ పరిస్థితులు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార నిర్వహణ వంటి అంశాల్లో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. కొన్ని సంస్థలు ప్రారంభ దశలోనే మూతపడుతున్నాయి. ఇలాంటి వైఫల్యాలను ఓటమిగా కాకుండా అనుభవాలుగా స్వీకరించే వాతావరణం ఏర్పడాలి. యువతకు సరైన మార్గదర్శకత్వం, ఆర్థిక సహకారం అందిస్తే మరిన్ని ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయి. **ఇంక్యుబేషన్ కేంద్రాలతో ప్రోత్సాహం**ప్రతి విశ్వవిద్యాలయంలో స్టార్టప్ ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. విద్యార్థుల కొత్త ఆలోచనలను గుర్తించి వాటిని వ్యాపారాలుగా మార్చేందుకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహకారం అందించాలి. అనుభవజ్ఞులైన పారిశ్రామికవేత్తలను మార్గదర్శకులుగా నియమించాలి. బ్యాంకులు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు, ఏంజెల్ ఇన్వెస్టర్లతో విద్యార్థులకు అనుసంధానం కల్పించాలి. కేవలం కార్యాలయాలు, ఇంటర్నెట్ సదుపాయాలకే పరిమితం కాకుండా ఆలోచన నుంచి ఉత్పత్తి తయారీ, మార్కెట్ ప్రవేశం వరకు పూర్తి సహకారం అందించాలి. **గ్రామీణ ప్రాంతాలకూ స్టార్టప్ అవకాశాలు**స్టార్టప్ సంస్కృతి హైదరాబాద్, బెంగళూరు, ముంబై వంటి నగరాలకే పరిమితం కాకూడదు. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లోని యువతకు కూడా అవకాశాలు కల్పించాలి. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ పరిశ్రమలు వంటి రంగాల్లో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలి. స్థానిక సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు చూపించే సంస్థలకు పెట్టుబడులు, శిక్షణ అందించాలి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరగడంతో పాటు నగరాలకు వలసలు కూడా తగ్గుతాయి. **తెలంగాణలో విస్తృత అవకాశాలు**స్టార్టప్ రంగంలో తెలంగాణకు ప్రత్యేక అవకాశాలున్నాయి. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, పరిశోధన రంగాలకు కేంద్రంగా ఎదిగింది. టీ-హబ్ వంటి సంస్థలు కొత్త వ్యాపారాలకు ప్రోత్సాహం అందిస్తున్నాయి. ఈ అవకాశాలను రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా విస్తరించాలి. వరంగల్, కరీంనగర్, ఖమ్మం తదితర

కవి కేసరి గా పేరు గాంచిన కపిలవాయి లింగ మూర్తి

కపిలవాయి లింగమూర్తి గొప్ప మేధావి వీరు మార్చి 31, 1928 అప్పటి మహబూబ్ నగర్ లో జన్మించారు ప్రముఖ కవి, రచయిత, సాహితీ పరిశోధకుడు.పద్య రచనతో ఆయన ప్రస్థానం ఆరంభమైనా కథా రచన, విమర్శ ప్రక్రియతో వెలుగులోకి వచ్చాడు. జానపద సాహిత్యం, పాలమూరు జిల్లాలోని దేవాలయాలపై విస్తృత పరిశోధనలు చేశాడు. 70 కి పైగా పుస్తకాలు రచించాడు. ఈయనకు కవి కేసరి అనే బిరుదు ఉంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేటు అందుకున్న తొలి వ్యక్తి కపిలవాయి లింగమూర్తి.2016లో తెలంగాణ ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారం అందుకున్నాడు.కపిలవాయి లింగమూర్తి వీరు అచ్చంపేట దగ్గర ఉన్న బల్మూర్ మండలం, జినుకుంటలో మాణిక్యమ్మ, వెంకటాచలం దంపతులకు మార్చి 31, 1928 న జన్మించారు. ఆయనకు రెండున్నరేళ్ళ వయసులో తండ్రి మృతి చెందడంతో మేనమామ పెద లక్ష్మయ్య దగ్గర పెరిగాడు. పాఠశాల విద్యను ఉర్దూ మాధ్యమంలో పూర్తి చేశాడు. ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలు రాసి తెలుగులో విశారద పత్రాన్ని సంపాదించాడు. వీరి సతీమణి మీనాక్షి కుమారులు కిషోర్ బాబు అశోక్ బాబు అనంతరం



ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ. (తెలుగు) పట్టా పొంది 1954లో నాగర్‌కర్నూల్ జాతీయోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా చేరాడు. ఆ తర్వాత 1972 లో పాలెం శ్రీవేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో ఉపన్యాసకుడుగా చేరి దశాబ్దం పాటు సేవలందించి 1983లో ఉద్యోగవిరమణ పొందాడు. లింగమూర్తి నడిచే విజ్ఞానసర్వస్వంగా పేరుపొందాడు.పలుగ్రంథాలు, పరిశోధనలు రచించి సాహితీవేత్తగా పేరుపొందాడు. వీరు గవర్నర్లు శ్రీకృష్ణకాంత్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ ముఖ్యమంత్రులు నందమూరి తారక రామారావు వై.యస్.రాజశేఖర్ రెడ్డి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో సన్మానాలు అందుకున్నారు.వీరికి వివిధ సంస్థలు, వ్యక్తుల ద్వారా వచ్చిన పురస్కారాలు 87 వరకు వున్నాయి సన్మానాలు అనేకం కపిలవాయికి తెలుగు విశ్వవిద్యాలయం 26.8.2014న గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. 30.08.2014 రోజున విశ్వవిద్యాలయం 13 స్నాతకోత్సవంలో చాన్స్‌లర్, రాష్ట్ర గవర్నర్ నరసింహన్ వీరికి గౌరవ డాక్టరేట్‌ను అందించారు.

తెలంగాణ రాష్ట్రంలో తెలుగు యూనివర్సిటీ నుంచి తొలి గౌరవ డాక్టరేట్ పొందిన వ్యక్తిగా కపిలవాయికి ఈ ఘనత దక్కింది. 1954 నుంచి 1983లో పదవీ విరమణ పొందే వరకు నాగర్ కర్నూల్ లోని జాతీయోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసి, అక్కడే స్థిరపడ్డారు. అనేక స్థలచరిత్రలు, దేవాలయాల కథలకు ఆయన ప్రాణంపోశారు. మొత్తం 130 రచనలు చేశారు

రచనలలో శతకాలు 13, సంకీర్తనలు 9, ఉదాహరణలు 5, వచన గేయ పద్య కృతులు 7, కావ్యాలు 7 ,ఆధ్యాత్మిక రచనలు 9 ,చరిత్రలు 18 ,నవలలు వచన రచనలు 6, కథా సాహిత్యం 3, సంకలనాలు వ్యాఖ్యానాలు 6 ,జీవిత చరిత్రలు/ ఆత్మకథలు 3,నాటకాలు 4, నిఘంటువులు 1, అనువాదాలు 5సంపాదితాలు పరిష్కృతులు 51, సంచికలు సంపాదకులు 6 ఉన్నవి.ముద్రిత అ ముద్రిత వ్యాసాలన్నీ కలిపి 500 . సుమారు 320 పుస్తకాలకు పీఠికలు ,ముందు మాటలు వెలువరించినారు.జీవితము సాహిత్యం పై ఆరు మంది పరిశోధక విద్యార్థులు వివిధ విశ్వవిద్యాలయాల లో ఎం.ఫిల్ పి.హెచ్.డి పట్టాలు పొందినారు

సమైక్యరాష్ట్రంలో తెలంగాణ కవులు, సాహితీ వేత్తలకు అన్యాయం జరిగిందని ఎన్నో సార్లు చెప్పారు వీరు 2018 నవంబర్ 6 న మరణించారు జీవోలు తెలుగులో రావాలని పాఠశాలల్లో తెలుగు బోధించాలి అని చెప్పారు అనేక సాహితీ సంస్థల్లో పని చేసారు కపిలవాయి అంటే నడిచే సాహిత్యం వీరి రచనలు చదివి స్ఫూర్తి పొందుదాం వీరి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిద్దాం

నవంబర్ 6 న ప్రముఖ కవి రచయిత కపిలవాయి లింగ మూర్తి వర్ధంతి సందర్భంగా

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా
9848445134

దివ్యాంగ విద్యార్థుల గుర్తింపునకు ప్రశస్థి 2.0 శిక్షణ



● తొలి దశ స్క్రీనింగ్ పూర్తి చేయాలి

● డీఈఓ గిరి రాజు గౌడ్

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్లు, స్పెషల్ ఎడ్యుకేటర్లకు ప్రశస్థి 2.0పై ఒకరోజు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల గుర్తింపునకు ప్రతి పాఠశాలలో పది రోజుల్లోగా స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయాలని సూచించారు.గుర్తించిన విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బి.మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి సంబంధించిన 64 ప్రశ్నలను పూర్తి చేసి తొలి దశ స్క్రీనింగ్ నిర్వహించాలని,

రెండో దశను స్పెషల్ ఎడ్యుకేటర్లు పాఠశాలలకు వెళ్లి పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ బండారు మన్మోహన్, రిసోర్స్ పర్సన్లు శ్రీధర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.


నవంబర్ మూడో వారంలో బాల వైజ్ఞానిక ప్రదర్శనలు

● విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులు రూపొందించాలి

● డీఈఓ ప్రశాంత్ రెడ్డి

వరంగల్,జోర్దార్ ప్రతినిధి:విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వరంగల్ జిల్లాలో ఇన్‌స్పైర్ అవార్డ్స్--మానక్ 2025--26, రాజ్య స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2026--27 జిల్లా స్థాయి ప్రదర్శనలను నవంబర్ మూడో వారంలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

ఇన్‌స్పైర్ అవార్డ్స్‌కు జిల్లాలో 144 మంది విద్యార్థులు ఎంపిక య్యారని, ఒక్కొక్కరికి ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ.10 వేల చొప్పున అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ నిధులతో వినూత్నమైన ప్రాజెక్టులు, వర్కింగ్ మోడళ్లు రూపొందించాలని సూచించారు.6 నుంచి 8వ తరగతి వరకు జూనియర్స్, 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు.ఉపాధ్యాయులు, డీఈఓ,బీఈఓ శిక్షణా



రులకు కూడా వినూత్న బోధనా పరికరాల ప్రదర్శనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రాజెక్టుల తయారీలో ప్రధానోపా ధ్యాయులు,సైన్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని,సొంత ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని డీఈఓ సూచించారు.

మబ్బుల పందిరి కింద పాఠశాల



ఒకవైపు ఎత్తైన మట్టి గుట్టలు
మరోవైపు ఆకాశాన్ని ముద్దాడే చెట్లు
పచ్చని తివాచిలా పరచుకున్న మైదానం

ఆ పరిసరాల్లో జ్ఞాన తరంగాలు
ఒకదానిపై మరొకటి పోటీ పడుతూ
తరగతి గదుల్ని ముంచెత్తుతున్నాయి

చుట్టూ వ్యాపించిన పంటచేల మధ్యన
తెల్లని మబ్బుల పందిరి కింద
విజ్ఞాన పవనాలు హత్తుకుంటున్నాయి

పొదరిల్లు లాంటి పాఠశాల కాదది
సువిశాలమైన ప్రాంగణంలో నిర్మాణమైన
సంతోషపు చంద్రశాలలా ఆహ్వానిస్తున్నది

స్ఫూర్తివంతమైన మంచి మాటలతో
పసి హృదయాల్లో అక్షర బీజాలను
నాటుతున్న బోధకుల కృషి అమూల్యమైనది



- గోపగాని రవీందర్
9440979882

మానేరు వాగులో ఇసుక దోపిడీకి అడ్డూ అదుపు లేదా?

అధికారుల మౌనంపై బీఆర్ఎస్ ఫైర్!

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండలంలోని కలికోట గ్రామ రెవెన్యూ పరిధిలో మానేరు వాగులో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగుతున్నాయంటూ బీఆర్ఎస్ టేకుమట్ల మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పేరు అడ్డుపెట్టుకొని వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ఇసుక తవ్వకాలు, రవాణా విషయంలో పోలీసుల ప్రమేయంపై కూడా స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. గతంలో కూలీలకు రోజుకు రూ.1,000 చెల్లించే చోట ప్రస్తుతం రూ.500 మాత్రమే తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు.

ఈ ఆరోపణలపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖలు ఉన్నప్పటికీ అక్రమ రవాణా కొనసాగడంపై ప్రశ్నలు లేవనెత్తారు.ఈ వ్యవహారానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నైతిక బాధ్యత వహించాలని, అక్రమ ఇసుక రవాణాపై తన వైఖరిని స్పష్టం చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మరోవైపు విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు కొనసాగితే భూగర్భ జలమట్టాలు తగ్గి రైతుల సాగునీటి అవసరాలు, ప్రజల తాగునీటి అవసరాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



మానేరు వాగులో ఇసుక తవ్వకాలు, రవాణాపై తక్షణ విచారణ చేపట్టాలని, దేవస్థానం పేరు మీద జరుగుతున్న రవాణాకు సంబంధించిన అనుమతులు, అధికారిక ఉత్తర్వులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ, మైనింగ్ శాఖలు సంయుక్త తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, బండెల నరేష్, ఆది రఘు, పింగిలి వెంకటేశ్వరరెడ్డి, మారం లింగారెడ్డి, గువ్వాడి లక్ష్మణ్, పొన్నం చంద్రయ్య, మాట్ల శ్రీనివాస్, మేకల రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యా ప్రగతిపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి



● జెడ్పీ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు-- ఉపాధ్యాయుల సమావేశం

చెన్నారావుపేట,జోర్దార్ ప్రతినిధి:చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వ్యక్తిగత, సామాజిక, మానసిక వికాసానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను వివరించి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేశారు. సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షల ఫలితాలు, వెనుకబడిన విద్యార్థుల అభ్యసన లోపాలను వివరించి, వాటిని అధిగమించేందుకు ప్రత్యేక బోధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లల చదువును పర్యవేక్షిస్తూ,ప్రతిరోజూ చదువుకు సమయం కేటాయించేలా ప్రోత్సహించాలని సూచించారు.

ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సునీత, పిన్నింటి బాలాజీరావు, మొగిలి,సుందర్,సతీష్ కుమార్,రమాదేవి, రామకృష్ణ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర గోశాలకు 100 గడ్డి కట్టల దానం

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర గోశాలకు మొగుళ్ళపల్లి మండలానికి చెందిన తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి కృష్ణవేణి దంపతులు, కుమార్తె వాసుకి, తల్లి పుష్పలత కలిసి కీర్తిశేషులు తిప్పిరెడ్డి జనార్దన్ రెడ్డి జ్ఞాపకార్థం గోమాతలకు 100 గడ్డి కట్టలను దానం చేశారు. ఈ కార్యక్రమంలో సాయిని రాజు, గాజుల రమేష్, మిడిమాలపు నాగరాజు, గజ్జి శ్రీనివాస్, గజ్జి సతీష్ తదితరులు శ్రమదానం చేశారు. దాత కుటుంబానికి గోశాల నిర్వాహకులు తాటికొండ చక్రపాణి, సహాయకులు మారం సరోత్తం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.


గోమాత ఆశీస్సులతో ఆ కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఝరి గ్రామానికి చెందిన వినోద్ బావిలో దూకి మృతిచెందాడు. మూడేళ్ల క్రితం ఇదే బావిలో పడి తన చిన్న కుమారుడు మృతిచెందడంతో అప్పటి నుంచి వినోద్ మద్యానికి బానిసైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

గత నాలుగు రోజులుగా అధికంగా మద్యం సేవిస్తూ, తాను కూడా అదే బావిలో పడి చనిపోతానని కుటుంబ సభ్యులతో చెబుతున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి అదే బావిలో దూకి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి భార్య శోభ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



బాలిక పై లైంగిక దాడి నిందితుడి రిమాండ్



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఉట్నూర్ మండలంలో 3 ఏళ్ల బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడు సయ్యద్ హాజీ, అతడి తండ్రి సయ్యద్ హైధర్ ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఉట్నూర్ ASP రుత్విక్ సాయి తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

వాహనం ఢీకొని గొర్రెలు మృతి



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:అదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్కెట్ యార్డ్ సమీపంలో గొర్రెల కాపరి గొర్రెలను మేపుతుండగా, జాతీయ రహదారిని దాటుతున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో 50కి పైగా గొర్రెలు మృతి చెందాయి.


గొర్రెల కాపరికి తీవ్ర గాయాలు కాగా, స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విరాట్ కోహ్లీ జన్మదిన వేడుకలు



మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:మండల కేంద్రంలో భారత క్రికెట్ స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ జన్మదిన వేడుకలను క్రికెట్ అభిమానులు ఘనంగా నిర్వహించారు.సీనియర్ క్రికెట్ క్రీడాకారులు నీరటి రాజు,చెక్క శ్రీధర్,దండు కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కోహ్లీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి
ఉన్నతి విద్య దోహదం



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి, సర్వతోముఖాభివృద్ధికి 'ఉన్నతి విద్య' కార్యక్రమం దోహదపడుతుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదిలాబాద్‌లోని బాలకుమ్‌దీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పీఎం శ్రీ)లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉన్నతి విద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు చదువులో మెరుగైన ప్రతిభ కనబరిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

బాధితులకు ఫోన్లు అందజేసిన
ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లాలో గత మూడేళ్లుగా చోరీకి గురైన, పోగొట్టుకున్న 1,260 సెల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వీటి విలువ రూ.18 లక్షలకు పైగా ఉంటుందని వెల్లడించారు.బుధవారం నిర్వహించిన సమావేశంలో 100 మంది బాధితులకు రికవరీ చేసిన ఫోన్లను అందజేశారు. చోరీకి గురైన ఫోన్లను సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలకు ఉపయోగించే అవకాశం ఉందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

పీఎస్ఎస్ ఫైర్ వర్క్స్
ప్రారంభించిన సర్పంచులు

- దీపావళి పండుగ వేళ బేగంపేట ఎక్స్ రోడ్డులో నూతన టపాసుల దుకాణం ప్రారంభం



రామగిరి జోర్దార్ ప్రతినిధి:దీపావళి పండుగను పురస్కరించుకుని రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బేగంపేట ఎక్స్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పీఎస్ఎస్ ఫైర్ వర్క్స్ (PSS Fire Works) టపాసుల దుకాణాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరై దుకాణాన్ని ప్రారంభించారు.

వ్యాపార రంగంలో నూతన అడుగు

ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు అవసరమైన టపాసులను అందుబాటులో ఉంచేందుకు నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. వ్యాపార రంగంలో అడుగుపెట్టిన నిర్వాహకులు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు. ప్రారంభించిన కొద్ది కాలంలోనే వ్యాపారం మంచి అభివృద్ధి సాధించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకున్నారు.

పండుగ సందడికి ప్రత్యేక ఆకర్షణ

దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో బేగంపేట ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన పీఎస్ఎస్ ఫైర్ వర్క్స్ దుకాణం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగకు కావాల్సిన టపాసుల కొనుగోళ్లకు ప్రజలకు అందుబాటులో ఉండేలా వ్యాపారాన్ని ప్రారంభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి కొమురయ్య గౌడ్, బండారి సదానందం, పుల్లెల సతీష్, బీవీ స్వామి గౌడ్, గిరవెన రాములు, బండ గోపాల్, సంధవెన కుమార్, కట్టెకోల మల్లేష్, గిరవెన రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవం



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవాన్ని అదిలాబాద్ జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సదన్లో ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ..

ఆర్టికల్ 39-ూ ప్రకారం ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం, ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.

వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సమస్యల తిష్ట!

- వసతుల కల్పనలో నిర్లక్ష్యం.. విద్యార్థులకు కష్టాలే మిగులు!
- హాస్టళ్లలో కిక్కిరిసిన గదులు.. రెండు నెలలుగా మెస్ సౌకర్యం కరువు!
- మూడు షేరింగ్ గదికి రూ.5,500 డిమాండ్ చేశారంటూ విద్యార్థుల ఆరోపణలు!



వికారాబాద్,(జోర్దార్ ప్రతినిధి):ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వైద్య విద్య ప్రమాణాలను పెంచాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కూడా అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో మౌలిక వసతుల కొరత, హాస్టళ్లలో ఇరుకైన గదులు, భోజన సదుపాయాల లేమి, రవాణా సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వైద్య విద్యలో సీట్ల సంఖ్య పెంపుపై చర్చ జరుగుతుంటే, మరోవైపు ఇప్పటికే ఉన్న వైద్య కళాశాలల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి నెలకొందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కళాశాలలో కనీస వసతులేవీ?

విద్యార్థులు వెల్లడించిన వివరాల ప్రకారం కళాశాలలో సరిపడా ఉపన్యాస తరగతి గదులు లేవని, భోజనశాల, వంటగది, ఈ-గ్రంథాలయం అందుబాటులో లేవని ఆరోపిస్తున్నారు. ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ (ఎఫ్ఎంటీ), కమ్యూనిటీ మెడిసిన్ (ఎస్పీఎం) ప్రయోగశాలలు కూడా లేవని పేర్కొంటున్నారు. తరగతి గదుల సమీపంలో తాగునీటి సదుపాయం, బాలురు, బాలికలకు సరైన మరుగుదొడ్లు లేవని చెబుతున్నారు. మైకులు, ధ్వనివ్యవస్థలు కూడా సరిపడా లేకపోవడంతో బోధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం ఆటస్థలం, వ్యాయామ సదుపాయాలు కూడా అందుబాటులో లేవని, దీనివల్ల విద్యార్థుల దైనందిన జీవన విధానంపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

హాస్టళ్లలో విద్యార్థుల అవస్థలు

బాలురు, బాలికల కోసం ఏర్పాటు చేసిన వసతి గృహాలు తాత్కాలిక భవనాల్లోనే కొనసాగుతున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. బాలికల హాస్టల్‌లో ఒక్కో పెద్ద గదిలో 16 నుంచి 17 మంది వరకు ఉండాల్సి వస్తోందని, చదువుకోవడానికి, సామగ్రి భద్రపరుచుకోవడానికి కూడా తగినంత స్థలం లేదని చెబుతున్నారు. కొత్తగా చేరిన విద్యార్థినులకు గదులు సరిపోక కారిడార్లలో విభజనలు చేసి వసతి కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాలుర హాస్టల్‌లోనూ ఒక్కో గదిలో ముగ్గురు ఉండాల్సిన పరిస్థితి ఉందని, చదువుకోవడానికి సరైన స్థలం లేదని పేర్కొంటున్నారు. వర్షం పడితే పైకప్పు నుంచి నీరు కారుతోందని, రెండు హాస్టళ్లలోనూ మరుగుదొడ్లు, స్నానపు గదులు సరిపడా లేవని ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా కళాశాల, హాస్టళ్లు అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండటంతో పాములు, తేళ్లు, ఇతర కీటకాల సంచారం భయాందోళనకు గురిచేస్తోందని విద్యార్థులు చెబుతున్నారు.

రెండు నెలలుగా మెస్ సౌకర్యం ఏదీ?

హాస్టళ్లలో గత రెండు నెలలుగా భోజనశాల సౌకర్యం అందుబాటులో లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రతిరోజూ మూడు పూటల భోజనం కోసం బయట హోటళ్లు, కర్రీ పాయింట్లపై ఆధారపడాల్సి వస్తోందని, లేదంటే విద్యార్థులే వంట చేసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. దీనివల్ల చదువుకోవడానికి కేటాయించాల్సిన సమయం వృథా అవుతోందని పేర్కొంటున్నారు. గతంలో మెస్ కాంట్రాక్టర్ అందించిన ఆహార నాణ్యతపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ కళాశాల యాజమాన్యం తగిన చర్యలు తీసుకోలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. బాలికల హాస్టల్‌లో ప్రారంభంలో మూడు షేరింగ్ గదికి ఒక్కొక్కరి నుంచి రూ.5,500 చొప్పున వసూలు చేయాలని అడిగినట్లు కూడా విద్యార్థుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మొత్తానికి సంబంధించిన వివరాలు, వసూలు నిబంధనలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

రవాణా కష్టాలతో క్లినికల్ పోస్టింగ్‌లకు ఆటంకం

కళాశాల నుంచి మాతా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్) సుమారు ఏడు కిలోమీటర్లు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని విద్యార్థులు చెబుతున్నారు. అయితే ఆసుపత్రులకు వెళ్లేందుకు కళాశాల తరఫున సరైన రవాణా సదుపాయం లేకపోవడంతో ప్రజా రవాణా, ఆటోలు లేదా సొంత వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని అంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే కుటుంబ దత్తత కార్యక్రమానికి వెళ్లేందుకు కూడా రవాణా సదుపాయం లేదని, బస్సుల సమయాలు క్లినికల్ పోస్టింగ్‌ల వేళలకు సరిపోక ఆలస్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కీలకమైన వైద్య పాఠ్యాంశాల బోధన, ఆసుపత్రి శిక్షణకు ఆటంకం కలుగుతోందని పేర్కొంటున్నారు.

అధికారులు స్పందించాలి.. విద్యార్థులకు న్యాయం చేయాలి!

వైద్య విద్య అనేది కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా ఆసుపత్రి అనుభవం, ప్రయోగశాలలు, ప్రాయోగిక శిక్షణతో కూడుకున్నది. అలాంటి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కనీస వసతులు కల్పించకపోతే నాణ్యమైన వైద్యులను ఎలా తయారు చేయగలమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వైద్య కళాశాల ఉన్నతాధికారులు, రాష్ట్ర వైద్య విద్యాశాఖ, జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని, హాస్టళ్లలో వసతి, భోజనం, తాగునీరు, రవాణా, బోధనా సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని విద్యార్థులు కోరుతున్నారు.

సీట్లు పెంచడం ఒక్కటే వైద్య విద్య అభివృద్ధి కాదు..

విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించి నాణ్యమైన వైద్య శిక్షణ అందించినప్పుడే ఆ లక్ష్యం నెరవేరుతుంది!

ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో
ప్లాస్టిక్ వాడకంపై అవగాహన



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:రైల్వే స్టేషన్‌లో ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల క్యాడేట్లు, రైల్వే సిబ్బందితో కలిసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. సౌత్ సెంట్రల్ రైల్వే స్పెషల్ క్యాంపెయిన్ 6.0లో భాగంగా స్టీల్ బాటిళ్లు వినియోగించాలని, ఆహారాన్ని వృథా చేయకుండా పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.

కరీంనగర్ జిల్లాల్లో ప్రైవేట్ కళాశాలల
ఫీజుల వేధింపులు అరికట్టాలి





- చదువు కన్నా ఫీజుల వసూళ్లపై ఎక్కువ దృష్టి పెట్టిన ప్రైవేట్ యాజమాన్యాలు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి నునావత్ శ్రీనివాస్ నాయక్, మచ్చ రమేష్

కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి:కరీంనగర్ నగరంలో, జిల్లాలో ప్రైవేట్ జూనియర్ కళాశాల వారు ఇంటర్ బోర్డు వార్షిక పరీక్ష ఫీజు చెల్లించేందుకు కళాశాల ఫీజు 70% చెల్లిస్తేనే వార్షిక పరీక్ష ఫీజు తీసుకుంటామని జిల్లాలోని ఆల్ఫోర్స్ , ఎస్ ఆర్, ట్రినిటీ, శ్రీ చైతన్య,కోటా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తున్నాయని , ఆయా కళాశాలల్లో విద్యార్థులకు చదువుకున్న ఫీజుల వసూళ్ల పైన ఎక్కువ శ్రద్ధ ఉందని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల పై పర్యవేక్షణ లేకపోవడం మూలంగా ఆయా కళాశాల వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికే వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ అడ్మిషన్లు కూడా ప్రారంభించి ఇప్పుడు అడ్మిషన్ తీసుకుంటే ఇంత ఫీజు రాయి తీస్తామని చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారని, అన్ని కళాశాలల వారు ఫీజులను నిబంధనలను విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని, ఒకవైపు ఎల్ నీనో ప్రభావం

కరువు వల్ల విద్యార్థులు వారి తల్లి దండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కానీ యాజమాన్యాలు ఇలాంటి మానవత దృక్పథం లేకుండా ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామంటూ విద్యార్థులను వేధిస్తున్నాయని ప్రవేట్ కళాశాలల్లో కళాశాల ఫీజు తో సంబంధం లేకుండా ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు తీసుకునేందుకు ఇంటర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రవేట్ జూనియర్ కళాశాల ఆగడాలు అరికట్టాలని శ్రీనివాస్ నాయక్, మచ్చ రమేష్ డిమాండ్ చేశారు.

మామునూరు విమానాశ్రయం
వరంగల్ ప్రజల చిరకాల ఆకాంక్ష



- ఎస్టీ కమిషన్ సభ్యుడు

వరంగల్,జోర్దార్ ప్రతినిధి:మామునూరు విమానాశ్రయం పునఃప్రారంభం వరంగల్ ప్రజల చిరకాల కలను సాకారం చేయనుందని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. గురువారం ఆయన మామునూరు విమానాశ్రయాన్ని సందర్శించి అభివృద్ధి పనులు, భూసేకరణ వివరాలను పరిశీలించారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్‌తో పాటు పరిసర జిల్లాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విమానాశ్రయం కోసం భూములు కోల్పోతున్న వారి వివరాలను వెల్లడించారు. వారిలో ఎస్సీలు 55, ఎస్టీలు ఒకరు, బీసీలు 214, ఓసీలు 60 మంది ఉన్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నిఖిత, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామకిష్టాపూర్(వి) సబ్‌స్టేషన్ పరిధిలో తరుచు
విద్యుత్ అంతరాయం.. ప్రజల అవస్థలు



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండలంలోని రామకిష్టాపూర్ (వి) సబ్‌స్టేషన్ పరిధిలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. సుమారు 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్‌లో సరైన విద్యుత్ నియంత్రణ పరికరాలు లేకపోవడం, ఓవర్‌లోడ్ కారణంగా తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని తెలిపారు. గంటల తరబడి ప్రజలు చీకట్లో మగ్గుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి నూతన పరికరాలు ఏర్పాటు చేసి, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుక కుమార్, కన్నూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఐడీ కార్డుతో బూత్‌లలో తిరుగుతున్నారని ఆరోపణ.. చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్

ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో, చింతూరు:

కూనవరం మండలం చూచి రేవులగూడెంలో ఎన్నికల సందర్భంగా నకిలీ ఐడీ కార్డుతో బూత్‌లలో తిరుగుతూ ఓటర్లను ప్రలోభపెడుతున్నారని టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రీమంతుల త్రివేణి భర్త శ్రీమంతుల సత్యనారాయణపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీమంతుల వెంకటరమణ ప్రశ్నించడంతో అక్కడికి వచ్చిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఐడీ కార్డును పరిశీలించి నకిలీదిగా గుర్తించి అతడిని బయటకు పంపినట్లు తెలిపారు.



అయినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు,

ఆ బూత్‌లో రీపోలింగ్ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

వెంకేపల్లిలో 20 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సైదాపూర్,జోర్దార్ ప్రతినిధి:సైదాపూర్ మండలం వెంకేపల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం స్థానిక సర్పంచ్ సునీత రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పంతంగి రవీందర్ కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్లు నిర్మించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవుట్‌రీచ్ వర్కర్‌పై ఫిర్యాదు

విచారణపై అధికారుల మౌనమెందుకు?

- **నియామక అర్హతలు, నివాస ధ్రువీకరణపై అనుమానాలు**
- **బాల్య వివాహాల కేసులు, ఆర్థిక సహాయ పథకం అమలుపై సమగ్ర విచారణకు డిమాండ్**

వరంగల్,(జోర్దార్ ప్రతినిధి):వరంగల్ జిల్లాలో గతంలో విధులు నిర్వహించిన ఓ బాలల సంక్షేమ విభాగం క్షేత్రస్థాయి కార్యకర్తపై వచ్చిన ఫిర్యాదు వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సదరు ఉద్యోగి నియామక అర్హతలు, నివాస ధ్రువీకరణ పత్రం, బాల్య వివాహాల కేసుల నిర్వహణ, బాలల సంక్షేమ కమిటీ వ్యవహారాలు, ఆర్థిక సహాయ పథకం అమలులో అవకతవకలు జరిగాయనే అనుమానాలపై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదుదారుడు కోరుతున్నారు.2022లో ఉద్యోగంలో చేరే సమయంలో సమర్పించిన శాయంపేట మండల నివాస ధ్రువీకరణ పత్రాన్ని, వాస్తవ నివాసానికి సంబంధించిన మొగుళ్లపల్లి మండల రికార్డులతో పోల్చి పరిశీలించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ధ్రువీకరణ పత్రం ప్రామాణిక తను అధికారులు తనిఖీ చేశారా లేదా అనే విషయంపై స్పష్టత కోరుతున్నారు.అలాగే 2020 నుంచి బాల్య వివాహాల కేసుల నిర్వహణలో సంబంధిత ఉద్యోగి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించారా? కేసుల వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేశారా? బాలల సంక్షేమ కమిటీ విచారణలు, ఉత్తర్వులు, పోలీసు రికార్డుల మధ్య వ్యత్యాసాలున్నాయా? అనే అంశాలపై విచారణ జరపాలని కోరారు.2025 జూలై నుంచి అమలవుతున్న ఆర్థిక సహాయ పథకంలో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక, నిధుల మంజూరు, చెల్లింపుల ప్రక్రియలో నిబంధనలు పాటించారా? లబ్ధిదారుల కుటుంబాల నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణల్లో నిజానిజాలేమిటి? అనే అంశాలను కూడా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ బాలల వ్యక్తిగత వివరాలను వెల్లడించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ బాల న్యాయ చట్టంలోని 74, 99 సెక్షన్లతో పాటు లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టంలోని 23వ సెక్షన్‌ను ప్రస్తావించింది. అయితే తమ ఫిర్యాదు బాలల వ్యక్తిగత వివరాల కోసం కాదని, ఉద్యోగి విధుల నిర్వహణ, నియామక అర్హతలు, పరిపాలనా లోపాలు, నిధుల వినియోగంపై విచారణ వివరాలు కోరుతున్నామని ఫిర్యాదుదారుడు చెబుతున్నారు.బాలల గోప్యతకు భంగం కలగకుండా కేసుల సంఖ్య, విచారణ పురోగతి, శాఖాపరమైన చర్యలు, పథకం కింద విడుదలైన నిధుల వివరాలను వెల్లడించడానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుదారుడి పేరు, సంబంధిత ఉద్యోగి పేరు ఒకే విధంగా ఉన్నట్లు శాఖ పేర్కొంటూ గుర్తింపు పత్రం కోరడంపైనా స్పందిస్తూ, అవసరమైన గుర్తింపు ధ్రువీకరణకు సహకరిస్తామని తెలిపారు.ఈ నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు, బాలల సంక్షేమ కమిటీ, మహిళా శిశు సంక్షేమ శాఖల రికార్డులను సమన్వయం చేసి స్వతంత్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బాలల గోప్యత పేరుతో పరిపాలనా అంశాలపై విచారణకు దూరంగా ఉండకుండా, ఫిర్యాదులోని ప్రతి అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ఫిర్యాదుదారుడు కోరుతున్నారు.

నిధుల కేటాయింపు హర్షణీయం



- **హుజూరాబాద్‌లో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్న పద్మశాలి సంఘం నాయకులు**

హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని కోకాపేటలో పద్మశాలీల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు కేటాయించడంతో పాటు విలువైన భూమిని కేటాయించడం పట్ల హుజూరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పద్మశాలీలను గుర్తించి గౌరవించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వి.హనుమంతరావు, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, చేనేత కార్పొరేషన్ చైర్మన్ దూదం వెంకటరమణతో పాటు చేనేత, పద్మశాలి సంఘాల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హుజూరాబాద్‌లో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలుజరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత సంఘం అధ్యక్షుడు బండారి సదానందం, సంఘం నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, కాజీపేట శ్రీనివాస్,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు పుల్లా రాధ, టౌన్ అధ్యక్షుడు మార్త రవీందర్,గడ్డం రాఘవేంద్ర,
మండల అధ్యక్షుడు కోమటి సదానందం,దాసి సదానందం,బీసీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక అంతరాల తొలగింపు విద్యతోనే సాధ్యం

- **సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ**

హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:సమాజంలోని ప్రజల బిడ్డలందరికీ సమానమైన, నాణ్యమైన, విద్య అందించినప్పుడు మాత్రమే సమాజంలో ఉన్న అంతరాలు తొలగిపోతాయని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ అన్నారు.
గురువారం హనుమకొండలోని పెన్షనర్స్ భవనంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రూపురెడ్డి రామిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా డిటిఎఫ్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డి. మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ "విద్యారంగం – సవాళ్లు" అనే అంశంపై మాట్లాడుతూ నేడు దేశంలో, రాష్ట్రములో ప్రజల బిడ్డలందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందడం లేదని అందుకే సమాజం ఇప్పటికీ అనేక సామాజిక, ఆర్థిక రాజకీయ అంతరాలతో కూడుకున్నదని, వాటిని పరిష్కరించనం తవరకు ఈ అసమానతలు తొలగిపోవన్నారు.



విద్య అనేక మేనేజ్మెంట్ల కింద అందించబడుతూ సమాజంలో చీలికలకు కారణమవుతున్నదన్నారు. విద్యారంగంలో రోజురోజుకు ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ పెరిగిపోతున్నదని, ప్రభుత్వ విద్యారంగం రోజు రోజుకు కుచించుకుపోతున్నదని అన్నారు. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం కారణంగా, పట్టించుకోకపోవడం కారణంగానే ఈ దుస్థితి నెలకొన్నది అన్నారు. విద్యారంగానికి బడ్జెట్లో కనీసం 20శాతం నిధులు కేటాయించి, ప్రైవేటు, కార్పొరేటీకరణను నియంత్రించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసినప్పుడే సమాజంలో ఆశించిన మార్పులు వస్తాయన్నారు.
సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వకాలం నుంచి పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు నేటికీ పరిష్కరించ బడడం లేదన్నారు.ఉపాధ్యాయ ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. ముఖ్యంగా పిఆర్సి గడువు ముగిసి 40 నెలలు కావస్తున్నా నేటికి అమలు చేయడం లేదన్నారు. 4 డి ఏ లు పెండింగ్లో ఉన్నాయని, కోట్లాది రూపాయల పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఆశాస్త్రీయంగా, ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టుగా ఉన్న జీవో 25ను సవరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.
సదస్సు అనంతరం రామిరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సమావేశం డిటిఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ .గోవిందరావు అధ్యక్షతన జరిగింది. రామిరెడ్డి మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో, ఉపాధ్యాయ ఉద్యమంలో చాలా అంకితభావంతో పని చేశారని, అతనితో ఉన్న అనుబంధాన్ని డిటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ప్రశంసించారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా వివిధ సామాజిక,ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.
ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ ఎం. గంగాధర్,డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాప బాబు దొర, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కె .శ్రీనివాస్, ములుగు జిల్లా అధ్యక్షులు జి.ఆదిరెడ్డి, డిటిఎఫ్ సీనియర్ నాయకులు తంగెళ్ల సుదర్శనం, గోపు సోమయ్య, అబ్దుల్ అలీం,జిల్లా కమిటీ సభ్యులు టి.ఆనందాచారి, టి.సూరయ్య, కె. నరసింహులు, డి. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాటయోధుడు నల్ల నర్సింహులు

- **వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యకులు చకిలం ఉపేందర్**

(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో టైగర్ నల్లా నర్సింహులు అలుపెరుగని పోరాట యోధుడని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చకిలం ఉపేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం వరంగల్ హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ల అధ్వర్యంలో చకిలం ఉపేందర్ అధ్యక్షతన గురువారం జరిగిన తెలంగాణ టైగర్ నల్లా నర్సింహులు 33 వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ తరం ప్రజలు వారి స్ఫూర్తిని పొంది ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్సా జనార్దన్ మాట్లాడుతూ నల్లా నర్సింహులు నిరంకుశ విస్నూరు దొరను, భూస్వామ్యుల ఆగడాలను ఎదిరించి ఎన్నో కేసులను ఎదుర్కొన్నారని, వారితో తనకు గల సహచర్యాన్ని అనుభవాలను పంచుకున్నారు. తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీర వెంకట రత్నం మాట్లాడుతూ నల్లా నర్సింహులు జీవిత చరిత్ర చదివి ప్రేరణ పొందానని నల్ల నర్సింహులు తీవ్ర నిర్బంధంలో కూడా తను నమ్మిన ఆశయాల



కోసం పోరాడారని, తెలంగాణ పేద రైతులకోసం ఉరికొయ్యలను కూడా ఎదిరించి పోరాడిన చరిత్ర వారిదని, యువతరం తెలంగాణ పోరాటయోధులను మరువరాదని అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ నల్లా నరసింహులు భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడారని, ఆయన పోరాట స్ఫూర్తిని పొంది బహుజనుల హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాలని అన్నారు.
వరంగల్ బార్ మాజీ అధ్యక్షులు వలస సుధీర్ మాట్లాడుతూ నల్ల నర్సింహులుకు అనాటి పాలకులు మూడుసార్లు ఉరిశిక్ష విధించబడినప్పటికీ ఆయన ధైర్యం కోల్పోలేదని, న్యాయస్థానాల్లో సైతం ధైర్యంగా తన వాదనలు వినిపించారని
ఆయన ధైర్యసాహసాలను చూసి పోలీసు అధికారులు సైతం ఆశ్చర్యపోయేవారని అంటూ ఆయన భార్య వజ్రమ్మ త్యాగం కూడా అనన్యమైనదని, నల్లా నరసింహులు భార్య వజ్రమ్మ కూడా పోరాట జీవితంలో అనేక కష్టాలను ఎదుర్కొన్నారని
భర్త ఉద్యమంలో ఉన్న సమయంలో ఆమెను కూడా అరెస్టు చేసి జైలులో ఉంచారని, జైలులో ఉన్నప్పుడే ఆమె ఒక ఆడశిశువుకు జన్మనిచ్చినట్లు తెలియజేస్తూ పీడిత ప్రజల విముక్తి కోసం నల్లా నర్సింహులు తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత పోరాట యోధుడని అలాంటి మహానీయుల నుండి బహుజన సమాజం స్ఫూర్తి పొంది అసమానతలను ప్రశ్నించే చైతన్యాన్ని సాధించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ లు తమ హక్కులకోసం ఏకమై ఐక్య ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో మరుగునపడిన నల్ల నర్సింహులు చరిత్రను భావితరాలకు అందించాలని తన వయసును లెక్కచేయకుండా అవిరామంగా కృషి చేస్తున్న సామాజిక వేత్త పెద్దలు దాసరి జనార్ధన్ ను వరంగల్ బార్ అధ్యక్షులు చకిలం ఉపేందర్ శాలువతో సత్కరించారు.
ఈ సమావేశంలో ఇరు బార్ అసోసియేషన్ల కార్యదర్శులు ఆర్ నాగేంద్ర చారి, ఊరుగొండ నరేందర్, ఉపాధ్యక్షురాలు వి లలితకుమారి, రఘుపతి, సంయుక్త కార్యదర్శి ఆడెపు సునిల్, సీనియర్ న్యాయవాదులు దాసరి ప్రేమ్ సాగర్, సాయిని నరేందర్, చిల్ల రాజేంద్ర ప్రసాద్, విలాసాగరం సురేందర్ గౌడ్, నీలా శ్రీధర్, సిద్ధు నాయక్, నర్సింగరావు, జన్ను పద్మ, నర్సింగ్, గంజి రమేష్, రాచకట్ల కృష్ణ, కుసుమ జగదీష్, పాము శరత్, నల్ల మహత్మ, గురిమిల్ల రాజు, కర్రు పావని, ఓరుగంటి కోటేశ్వర్ తదితర న్యాయవాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ



భద్రాద్రి కొత్తగూడెం,జోర్దార్ ప్రతినిధి: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో దమ్మపేట మండలంలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి శంభు ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. వర్షాల కారణంగా పాఠశాల భవనాలు దెబ్బతిన్నాయా, ఆవరణలో ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయనే అంశాలను తనిఖీ చేశారు. పరిశీలన వివరాలను కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందజేయనున్నట్లు తెలిపారు.అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది పనితీరును పరిశీలించారు. కార్యాలయ భవనం పూర్తిగా తడిసి శిథిలావస్థకు చేరుకున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జగపతి పాల్గొని పాఠశాలల భౌతిక పరిస్థితులను డీఈఓకు వివరించారు.

స్మార్ట్‌వాచ్‌లు ఆరోగ్యానికి నిజంగానే మేలు చేస్తాయా నిపుణులు ఏం చెబుతున్నారు..?

స్మార్ట్‌వాచ్‌లు ప్రస్తుతం కేవలం అడుగుల సంఖ్యను లెక్కించడానికే కాకుండా గుండె స్పందన, నిద్ర, శారీరక శ్రమ వంటి ఆరోగ్య వివరాలను నమోదు చేస్తున్నాయి. కొన్ని పరికరాలు గుండె స్పందనలో అసాధారణ మార్పులను గుర్తించి హెచ్చరికలు కూడా ఇస్తున్నాయి. రోజువారీ అడుగుల సంఖ్య, గుండె వేగం, నిద్ర వ్యవధిని గమనించడం ద్వారా ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవచ్చు. అయితే స్మార్ట్‌వాచ్‌లో కనిపించే ప్రతి హెచ్చరికా అనారోగ్యానికి సంకేతం కాదు. ఫలితాలు సాధారణంగా ఉన్నంత మాత్రాన ఆరోగ్య సమస్యలు లేవని భావించకూడదు. కొన్ని పరికరాలు రక్తంలోని ఆక్సిజన్ స్థాయి, ఒత్తిడి అంచనాలు, గుండె స్పందనలో మార్పులను కూడా నమోదు చేస్తాయి. వీటి కచ్చితత్వం పరికరాన్ని బట్టి మారుతుంది. అందువల్ల మన ఆరోగ్య లక్ష్యాలకు ఉపయోగపడే వివరాలపైనే దృష్టి పెట్టాలి.

ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌ను గుర్తిస్తాయి..

కొన్ని స్మార్ట్‌వాచ్‌లు కర్ణిక దడ (ఏట్రియల్ ఫిబ్రిలేషన్) ఉండే అవకాశాన్ని గుర్తిస్తాయి. ఈ సమస్య వల్ల గుండెలో రక్తం గడ్డకట్టి మెదడుకు రక్తప్రసరణను అడ్డుకునే ఇస్కీమిక్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం సుమారు ఐదు రెట్లు పెరుగుతుంది. అయితే స్మార్ట్‌వాచ్ ఇచ్చే హెచ్చరిక వైద్య నిర్ధారణ కాదు. అసాధారణ గుండె స్పందన గురించి హెచ్చరిక వస్తే వైద్యుడిని సంప్రదించి అవసరమైన ఈసీజీ లేదా ఇతర పరీక్షలు చేయించుకోవాలి. మరోవైపు, ఎలాంటి హెచ్చరిక రాకపోయినా గుండె సమస్యలు లేవని నిర్ధారించలేం. స్మార్ట్‌వాచ్‌లు నేరుగా స్ట్రోక్‌ను నివారించలేవు. అయితే కర్ణిక దడను ముందుగా గుర్తించి, వైద్య చికిత్స పొందేలా ప్రోత్సహించడం ద్వారా కొందరిలో స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. అవసరమైతే వైద్యులు రక్తం గడ్డకట్టకుండా చేసే మందులను సూచిస్తారు.

అతిగా ఆధారపడకూడదు..

స్మార్ట్‌వాచ్‌లపై అతిగా ఆధారపడడం అనవసరమైన ఆందోళనకు దారితీస్తుంది. వ్యాయామం, నిద్ర, భావోద్వేగాల వల్ల గుండె స్పందన సహజంగానే మారుతుంది. పరికరాన్ని సరిగ్గా ధరించకపోవడం లేదా కదులుతూ కొలత తీసుకోవడం వల్ల కూడా ఫలితాల్లో తేడాలు వస్తాయి.. ప్రతి చిన్న మార్పునూ అనారోగ్యంగా భావించకూడదు. అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ నియంత్రణ, సమతుల ఆహారం, వ్యాయామం, పొగాకుకు దూరంగా ఉండడం వంటి అలవాట్లు స్ట్రోక్ నివారణకు ముఖ్యమైనవి. ముఖం ఒకవైపు వాలిపోవడం, చేతిలో అకస్మాత్తుగా బలహీనత రావడం, మాట తడబడడం వంటి లక్షణాలు కనిపిస్తే స్మార్ట్‌వాచ్ హెచ్చరిక కోసం ఎదురుచూడకుండా వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందాలి.

వైద్యుల నిర్ణయమే కీలకం..

స్మార్ట్‌వాచ్‌లు, వాటికి అనుసంధానమైన అనువర్తనాలు నిద్ర, గుండె స్పందన, శారీరక శ్రమ వంటి వ్యక్తిగత ఆరోగ్య సమాచారాన్ని సేకరిస్తాయి.

సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి



కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి: కమలాపూర్ మండలంలోని 11 గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఝాన్సీరాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావంపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, గట్టు శ్రీధర్, ఉరుసు తిరుపతి, మిల్కూరు శ్రీనివాస్, నెగ్గుల లింగయ్య, చకిలం దయాకర్, కిన్నెర కృష్ణమూర్తి, ఆకినపల్లి భిక్షపతి, యాకూబ్ పాషాతో పాటు కాంగ్రెస్ నాయకులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం

విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి
ప్రజా ప్రభుత్వం పెద్దపీట

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:తాండూరు పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థు లకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు దుస్తులు అందజేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల సంక్షే మం, విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రా ధాన్యత ఇస్తోందన్నారు. నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. దుస్తుల పంపిణీ సమా నత్వం, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులకు అల్పాహారం అందించడం ద్వారా పోషకాహారం, ఆరోగ్యం మెరుగుపడి చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో చదివి ఉన్నత స్థా యికి ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాలకు, తాం డూరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థి నీ విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్యాన్నినిర్దేశించుకుని
విద్యార్థులు కష్టపడి చదవాలి



సైదాపూర్,జోర్దార్ ప్రతినిధి:సైదాపూర్ మండలం లోని గొడిశాల ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను గురువారం సందర్శించిన బాలల హక్కుల ప్రతి నిధి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాలల హక్కులు, బాల కార్మిక ని ర్మూలన, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, నిర్బంధ విద్యా హక్కు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహు మతులు అందజేశారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని సూచించారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సత్య నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషికి తల్లిదండ్రుల సహకారం తోడైతే విద్యార్థులు మం చి ఫలితాలు సాధిస్తారని తెలిపారు.

చెకుముకి సైన్స్ సంబురాల పోస్టర్ ఆవిష్కరణ



● విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి.

● జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్

(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి)విద్యార్థుల్లో చిన్ననా టి నుంచే ప్రశ్నించే తత్వం, హేతుబద్ధ ఆలోచన, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని హను మకొండ జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్ అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సం వత్సరం పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ల్లో నాలుగు దశలుగా నిర్వహించే చెకుముకి బాలల సైన్స్ టాలెంట్ టెస్ట్ -- చెకుముకి సైన్స్ సంబురాలు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న మూఢనమ్మకాలను తొలగించడంలో జన విజ్ఞాన వేదిక నిబద్ధతతో పనిచేస్తోందని అభినందించారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తూ, ఆధారాలతో ఆలోచించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ అంజనేయులు మాట్లాడుతూ, సైన్స్‌ను పుస్తకాలకే పరిమితం చేయకుండా ప్రయోగాలు, పరిశీలనలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా నేర్చుకోవాలని అన్నారు.
జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కె.వి. ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, సైన్స్ టాలెంట్ టెస్ట్‌తో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రయోగాత్మక నైపుణ్యాలు, శాస్త్రీయ ఆలోచనలను పెంపొంది ంచే వివిధ కార్యక్రమాలను చెకుముకి సైన్స్ సం బురాల్లో నిర్వహిస్తామని తెలిపారు.
జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , నాయకులు వేణు, సుమలత, శ్రీనివాస్, అశోక్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీల్లో హైదరాబాద్ సిటీ
పోలీస్ జట్టుకు ప్రథమ స్థానం

● వరంగల్‌లో నిర్వహించిన పోలీస్ టీమ్ రేంజ్ మీట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు



హనుమ కొండ,జోర్దార్ ప్రతినిధి: వరంగల్ నగరంలో నవంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు నాలుగు రోజులపాటు నిర్వ హించిన పోలీస్ టీమ్ రేంజ్ మీట్‌లో హైదరాబాద్ సిటీ పోలీస్ జట్టు ఫుట్‌బాల్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన పోలీస్ జట్లు పాల్గొనగా, హైదరాబాద్ సిటీ పోలీస్ క్రీడా కారులు తమ ప్రతిభను చాటుకున్నారు. మైదా నంలో జట్టు సభ్యులు అద్భుతమైన సమన్వయం, క్రీడాస్ఫూర్తి, పట్టుదలతో ఆడి ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం ప్రదర్శించారు. జట్టు సభ్యుల సమష్టి కృషి, క్రమశిక్షణతో కూడిన ఆటతీరు విజయానికి దోహదపడ్డాయి.పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానాన్ని సాధించడం ద్వారా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు.పోలీసు విధులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటుకోవడం విశేషమని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా విజేతలైన హై దరాబాద్ సిటీ పోలీస్ ఫుట్‌బాల్ జట్టు సభ్యులకు ప్రముఖ హోటల్ యజమాని రాజేందర్ శుభాకా ంక్షలు తెలియజేశారు.

మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలి

● 010 ఖాతా ద్వారా వేతనాలు చెల్లించాలి.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

● ప్రభుత్వానికి రాష్ట్ర జేఏసీ నాయకుడు రేచవేని కిరణ్ కుమార్ విజ్ఞప్తి



హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:తెలంగాణలోని మోడ ల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు 010 ఖాతా ద్వారా వేతనాలు చెల్లించాలని రాష్ట్ర జేఏసీ నాయకులు, తెలంగాణ టీచర్స్ ఎంప్లాయీస్ టీం రాష్ట్ర అధ్య క్షుడు రేచవేని కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరా రు. మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయు లు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమ స్యలకు శాఖలో విలీనం ద్వారానే శాశ్వత పరిష్కా రం లభిస్తుందని పేర్కొన్నారు.2013 జూన్‌లో ఎ ర్పడిన ప్రాంతాల విద్యార్థులకు ఆంగ్ల మాధ్య మంలో నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో మోడల్ స్కూళ్లను ప్రారంభించారని తెలిపారు. ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 355 పాఠశాలలు ప్రార ంభం కాగా, రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ లో 194 మోడల్ స్కూళ్లు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రస్తుతం ఈ పాఠశాలల్లో 1,07, 782 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇక్కడ విద్యనభ్యసించిన వేలాది మంది విద్యార్థులు బాసర త్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాస ంస్థల్లో ప్రవేశాలు పొంది ఉన్నత స్థాయికి చేరు కున్నారని పేర్కొన్నారు.అయితే విద్యార్థులకు నా ణ్యమైన విద్య అందిస్తున్న మోడల్ స్కూళ్లలో ఉపా ధ్యాయులు, ఉద్యోగుల కొరతతో పాటు అనేక సేవా సమస్యలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశా రు. మొత్తం 3,880 ఉపాధ్యాయ పోస్టులు మం జూరు కాగా, ప్రస్తుతం 2,791 మంది రెగ్యులర్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, ప్రిన్సిపాల్ పోస్టులతో కలిపి 1,089 ఖాళీలు ఉన్నాయని తెలి పారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 1,746 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని, అద నంగా కళలు, కంప్యూటర్, యోగా, గ్రంథాలయ విభాగాలకు మరో 776 మందిని ని యమిం చేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టిందని వివరి ంచారు.మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశా ఖలో విలీనం చేసి 010 ఖాతా ద్వారా వేతనాలు చెల్లించాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబా ల్లో అర్హులకు కారుణ్య నియామకాలు కల్పించడ ంతో పాటు కుటుంబ పింఛను, మరణానంతర ప్రయోజనాలు మంజూరు చేయాలని కోరారు. టీజీటీ ఉపాధ్యాయులకు 2013 నుంచి కాల్పనిక సేవాకాలాన్ని గుర్తించి సీనియారిటీ, పదోన్నతు లు, ఇతర సేవా ప్రయోజనాలు కల్పించాలని డి మాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలు, సీపీఎస్ మ్యాచింగ్ నిధులను విడు దల చేయాలని, ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా పథకం వర్తింపజేయాలని కోరారు. జీవో 317 మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేసి పెండింగ్ పదోన్నతులను వెంటనే చేపట్టాలని సూచించారు. మోడల్ స్కూళ్లలో జూని యర్ అధ్యాపకుల పోస్టులు ఏర్పాటు చేసి అర్హు లైన పీజీటీలకు పదోన్నతులు కల్పించాలని, హిం దీ పీజీటీ పోస్టులు మంజూరు చేసి అర్హులైన హిందీ టీజీటీలకు పదోన్నతులు కల్పించాలని కోరారు.అలాగే టీజీటీ, పీజీటీ సైన్స్ ఉపాధ్యా యులపై ఉన్న అదనపు పనిభారాన్ని తగ్గించాలని, దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ విధా నాలకు అనుగుణంగా క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. గంటల ప్రాతిపదికన పనిచేస్తున్న ఉపా ధ్యాయులకు నెలకు కనీసం రూ.35 వేల వేతనం చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యా శాఖలో విలీనం చేసి 010 విధానంలో వేతనాలు చెల్లిస్తున్నారని, అదే విధానాన్ని తెలంగాణలోనూ అమలు చేస్తే ఉపాధ్యాయులు, ఉద్యోగుల అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రేచవేని కిర ణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం మోడల్ స్కూ ళ్ల ప్రాధాన్యతను గుర్తించి, వాటి అభివృద్ధితో పాటు ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరి ష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

నర్సింగ్ కళాశాలలో ఆరోపణల కలకలం!

● ప్రిన్సిపాల్ తీరుపై ఫిర్యాదు వచ్చినట్లు ప్రచారం.. విచారణకు సిద్ధమైన ఉన్నతాధికారులు

● ఫిర్యాదు నిజమా? వాస్తవాలేమిటి? నర్సింగ్ శాఖలో తీవ్ర చర్చ

హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ నర్సింగ్ శా ఖలో ఓ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు సంబం ధించిన ఫిర్యాదు వ్యవహారం కలకలం రేపుతోం ది. అధ్యాపకుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నా రంటూ ఫిర్యాదు వచ్చినట్లు ప్రచారం జరగడంతో నర్సింగ్ శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం. ఈ వ్యవహారం నిజమా? లేక అస త్య ప్రచారమా? అన్నది తేల్చేందుకు అధికారులు విచారణకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.గురువారం ఓ పత్రికలో ప్రచురితమైన కథనం నర్సింగ్ విభాగంలో చర్చనీయాంశంగా మారింది. సదరు వ్యక్తి సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషి స్తున్నారంటూ వచ్చిన ఆరోపణలు అధికార వర్గాల్లో చర్చకు దారితీశాయి.

విచారణకు కమిటీ ఏర్పాటు?

ఈ ఆరోపణలపై వాస్తవాలను తెలుసుకునేందుకు శుక్రవారం సదరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించి విచారణ చేపట్టేందుకు అధికారుల కమిటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. గురు వారం హైదరాబాద్‌లోని నర్సింగ్ శాఖ ఉన్నతా ధికారులు కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు ఎవరు చేశారు? అసలు ఏం జరిగింది? అనే వివరాలను అడిగి తెలుసుకున్నట్లు తెలు స్తోంది.అయితే తమ కళాశాల సిబ్బంది ఫిర్యాదు చేయలేదని, ఈ వ్యవహారం గురించి తమకు తెలి యదని అక్కడ పనిచేస్తున్న అధ్యాపకులు తెలిపి నట్లు సమాచారం. దీంతో అసలు ఫిర్యాదు ఎవరు చేశారు? ఫిర్యాదులో పేర్కొన్న అంశాలకు ఆధారా లున్నాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నర్సింగ్ కళాశాలల్లో సమస్యలు ఎన్నో.. కొత్త వివాదం మరెన్నో!
ఇప్పటికే తెలంగాణలోని పలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు అధ్యాపకుల కొరత, బోధనా పరమైన సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కళాశా ల ప్రిన్సిపాల్, సిబ్బంది మధ్య వివాదానికి సంబ ంధించిన ఫిర్యాదు తెరపైకి రావడం శాఖలో మరింత చర్చకు దారితీసింది.

విచారణలో తేలనున్న అసలు విషయం!

శుక్రవారం జరగనున్నట్లు సమాచారం అందుతు న్న విచారణలో ఫిర్యాదులోని ఆరోపణలపై అది కారులు ఎలాంటి వివరాలు సేకరిస్తారు? ఫిర్యాదు చేసిన వారి వివరాలు వెలుగులోకి వస్తాయా? కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు, సిబ్బంది వాంగ్మూలాలు తీసుకుంటారా? అన్నది ఆసక్తిక రంగా మారింది.అయితే ఇప్పటివరకు ఆరోపణ లు స్వతంత్రంగా నిర్ధారణ కాలేదు. విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. అధికారులు పారదర్శకంగా విచారణ జరి పి ఆరోపణల్లోని నిజానిజాలను వెల్లడించాలని వి ద్యాపర్గాలు కోరుతున్నాయి.

మెగా డీఎస్సీకి నిరుద్యోగుల డిమాండ్

● టెట్ తర్వాత ఆలస్యం వద్దు.. మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేయాలి!

● గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా డి.ఎడ్, బి.ఎడ్ అభ్యర్థుల నిరసన



(హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి):రాష్ట్రంలో ఉపాధ్యా య ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని, మెగా డీఎస్సీతో పాటు గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్లను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర డి.ఎడ్ & బి.ఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఖాళీలపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

ఈ సందర్భంగా అభ్యర్థుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యాశాఖలో పదోన్నతుల కార ణంగా ఏర్పడిన ఖాళీలతో పాటు ఉద్యోగుల పద వీ విరమణ వల్ల ఖాళీ అయిన ఉపాధ్యాయ పోస్టు ల వివరాలను అధికారులు తక్షణమే సేకరించా లని కోరారు. శాఖాపరంగా ఖాళీలను పరిశీలిం చి, ఆమోదించి, వాటికి సంబంధించిన సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని డిమాండ్ చేశారు. ఖాళీల వివరాలపై స్పష్టత తీసుకువచ్చి, అన్ని పోస్టులను భర్తీ చేసేలా ప్రభు త్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

టెట్ తర్వాత నియామక ప్రక్రియ చేపట్టాలి

జనవరిలో నిర్వహించనున్న టెట్ పరీక్షల అన ంతరం ఎలాంటి జాప్యం చేయకుండా మెగా డీఎ స్సీ, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ ని యామక నోటిఫికేషన్లను విడుదల చేయాలని కోరారు. ఏళ్ల తరబడి ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని పేర్కొన్నారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఉపా ధ్యాయ పోస్టులన్నింటినీ గుర్తించి, ఒకేసారి భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ నిరసన కార్యక్రమంలో దుర్గం హరీశ్, తొలేం కళ్యాణ్, వెంకట సాయి, వినయ్, అస్మా, అరవి ంద్, రాము, సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

వేక్-అప్ స్ట్రోక్ అంటే ఏమిటి
లకణాలు ఎలా ఉంటాయి.. ఏం చేయాలి..?

రాత్రి నిద్రపోయే ముందు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఉదయం నిద్రలేచేసరికి మాట తడబడడం, శరీ రంలోని ఒకవైపు బలహీనత, చూపు మసక బారడం వంటి లక్షణాలతో కనిపిస్తారు. ఇవి నిద్రలో ఉన్నప్పుడే పక్షవాతం (స్ట్రోక్) వచ్చింద నడానికి సంకేతాలు అవుతాయి. దీన్నే వేక్-అప్ స్ట్రోక్ అంటారు. మెదడులోని కొంత భాగానికి రక్తప్రసరణ నిలిచిపోవడం వల్ల స్ట్రోక్ వస్తుంది. రక్తనాళంలో రక్తం గడ్డకట్టి అడ్డంకి ఏర్పడితే ఇస్కీమిక్ స్ట్రోక్ అని, రక్తనాళం చిట్లి మెదడులో రక్తస్రావం జరిగితే మరో రకమైన స్ట్రోక్ అని అంటారు. నిద్రలో లక్షణాలు గుర్తించలేకపోవడం తో మెలకువ వచ్చిన తర్వాతే సమస్య బయట పడుతుంది. చివరిసారిగా ఎలాంటి లక్షణాలు లేకుండా ఆరోగ్యంగా ఉన్న సమయాన్ని లాస్ట్ నోన్ వెల్ టైమ్ అంటారు. స్ట్రోక్ వచ్చిన సమ యం తెలియకపోయినా మెదడు స్కానింగ్, వైద్య పరీక్షల ఆధారంగా చికిత్స సాధ్యమో లేదో వైద్యులు నిర్ణయిస్తారు.

లక్షణాలను ఎలా గుర్తించాలి..?

స్ట్రోక్ లక్షణాలను గుర్తించేందుకు బీఫాస్ట్ పద్ధతి ఉపయోగపడుతుంది. ఇందులో బ్యాలెన్స్ అంటే అకస్మాత్తుగా శరీర సమతుల్యత కోల్పోవడం, తల తిరగడం లేదా నడవలేకపోవడం, ఐస్ అంటే చూపు మసకబారడం, రెండుగా కనిపించడం లేదా చూపు కోల్పోవడం ఫేస్ అంటే నవ్వినప్పుడు ముఖం ఒకవైపు వాలిపోవడం, ఆర్మ్ అంటే ఒక చేయి బలహీనంగా మారడం, స్పీచ్ అంటే మాట తడబడడం లేదా మాట్లాడిన మాటలు అర్థం కాకపోవడం. టైమ్ అంటే ఈ లక్షణాల్లో ఏ ఒక్కటి కనిపించినా వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందడం. అకస్మాత్తుగా తిమ్మిరి, గందరగోళం, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కూడా వస్తాయి. తాత్కాలికంగా వచ్చి తగ్గిపోయే లక్షణాలు కూడా మినీ స్ట్రోక్ (టీఐఏ) అవుతాయి. లక్షణాలు తగ్గినా నిర్లక్ష్యం చేయకూడదు. అవి మొదట గుర్తించిన సమయాన్ని, చివరిసారిగా ఆరోగ్యంగా ఉన్న సమయాన్ని నమోదు చేసుకోవాలి.

ముప్పును పెంచే కారణాలు ఇవే..

అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం స్ట్రోక్ ముప్పును పెంచుతాయి. గుండె స్పందన క్రమం తప్పే ఎట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల రక్తం గడ్డకట్టే ప్రమాదం ఉంటుంది. నిద్రలో శ్వాస పదేపదే ఆగిపోయే స్లీప్ అప్నియా కూడా గుండె, రక్తనాళాల సమస్యలతో సంబంధం కలిగి ఉంటుంది. ఉదయం వేళ రక్తపోటు సహజంగా పెరగడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం కూ డా కొందరిలో ప్రమాదాన్ని పెంచుతాయి. పరిస్థితిని బట్టి రక్తం గడ్డలను కరిగించే థ్రాంబోలి సిస్ మందులు లేదా ప్రత్యేక గొట్టం ద్వారా గడ్డను తొలగించే మెకానికల్ థ్రాంబెక్టమీ చికిత్స అందించవచ్చు. ప్రత్యేక మెదడు స్కానింగ్ పరీక్షల ఆధారంగా వేక్-అప్ స్ట్రోక్ బాధితుల్లో కొందరికి కూడా ఈ చికిత్సలు అందించే అవకాశం ఉంటు ంది. కోలుకునేందుకు ఫిజియోథెరపీ, మాటకు సంబంధించిన చికిత్స, పునరావాస చికిత్సలు ఉపయోగపడతాయి.

ఏ వయస్సు వారికి వస్తుంది..

స్ట్రోక్ వృద్ధులకు మాత్రమే వస్తుందనుకోవడం పొరపాటు. ఏ వయసు వారికైనా వస్తుంది. ప్రతి స్ట్రోక్‌లోనూ పక్షవాతం రావాల్సిన అవసరం లేదు. కొందరిలో మాట, చూపు, నడక లేదా ఆలోచనా సామర్థ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ముప్పును తగ్గించుకోవడానికి రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ధూ మపానానికి దూరంగా ఉండడం, క్రమబద్ధమైన నిద్ర అలవాట్లు పాటించడం అవసరం. విపరీ తమైన గురక, నిద్రలో శ్వాస ఆగిపోవడం వంటి లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి. నిద్రలేచి నప్పుడు మాట, చూపు, కదలికలు లేదా శరీర సమతుల్యతలో అకస్మాత్తుగా మార్పు కనిపిస్తే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం పొందాలి. సకాలంలో చికిత్స అందిం చడం వల్ల మెదడుకు జరిగే నష్టాన్ని తగ్గించి కోలుకునే అవకాశాలను మెరుగుపరచవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

సిక్సర్ కొట్టిన టీమ్ సైఫర్ట్‌కు షాక్.. గుర్నూర్ మాస్టర్ ప్లాన్ వెనుక అర్ష్‌దీప్, కాంబోజ్



న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా యంగ్ ఫేసర్ గుర్నూర్ బ్రార్ అదరగొట్టాడు. మొదటి ఓవర్లోనే టిమ్ సైఫర్ట్ అతడి బౌలింగ్‌లో సిక్సర్ బాదాడు. అయినా గుర్నూర్ నిరాశ చెందలేదు. వెంటనే తన బౌలింగ్‌లో మార్పులు చేసుకున్నాడు. ఈ క్రమంలో అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్ ఇచ్చిన సలహాలు కూడా అతడికి బాగా ఉపయోగపడ్డాయి. ఆ తర్వాత సైఫర్ట్‌తో పాటు మరో ఇద్దరు న్యూజిలాండ్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఆక్లాండ్‌లో జరిగిన తొలి వన్డేలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 13వ ఓవర్లో గుర్నూర్‌కు బంతి అందించాడు. అయితే తన మొదటి ఓవర్లోనే గుర్నూర్ 13 పరుగులు సమర్పించుకున్నాడు. ఇందులో సైఫర్ట్ కొట్టిన సిక్సర్ కూడా ఉంది. ఆ బంతి కొంచెం ముందుగా పడటంతో బ్యాటర్‌కు భారీ షాట్ ఆడే అవకాశం దక్కిందని గుర్నూర్ గుర్తించాడు. దీంతో తర్వాతి ఓవర్లో బంతిని కొంచెం వెనక్కి వేసి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాలని నిర్ణయించుకున్నాడు.

ఈ మార్పు గురించి అప్పటికే ఆ మైదానంలో బౌలింగ్ చేసిన అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్‌తో గుర్నూర్ చర్చించాడు. తన 6.5 అడుగుల హైట్ ఉపయోగించుకోవాలంటే హార్డ్ లెంగ్త్‌లో బంతులు వేయాలని వారు సూచించారు. అంటే బ్యాటర్‌కు పూర్తిగా ముందుకు వచ్చి ఆడే అవకాశం ఇవ్వకుండా, పిచ్‌పై కొంచెం వెనక్కి పడేలా వేగంగా బంతులు వేయడం అన్నమాట. దీనివల్ల బంతి ఎక్కువగా బౌన్స్ అవుతుంది. గుర్నూర్ ఎత్తు కూడా అతడికి అదనపు ప్రయోజనం కలిగిస్తుంది. ఈ సలహాను అమలు చేసి అతడు సైఫర్ట్‌ను ఇబ్బంది పెట్టాడు.15వ ఓవర్‌లో గుర్నూర్ వేసిన ఫస్ట్ బంతిని సైఫర్ట్ సరిగ్గా ఆడలేకపోయాడు. బంతి బ్యాట్ పైభాగానికి తగిలి మిడ్ ఆన్ దిశగా వెళ్లింది. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న ప్రత్యామ్నాయ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ క్యాచ్ అందుకోవడంతో సైఫర్ట్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆ తర్వాత టామ్ లాథమ్, బ్లెయిర్ టిక్నర్ వికెట్లను కూడా గుర్నూర్ తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తంగా 9.2 ఓవర్లలో 44 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఒక సిక్సర్‌తో మొదలైన అతడి బౌలింగ్.. మూడు వికెట్లతో ముగియడం విశేషం.ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు సమష్టిగా రాణించారు. అర్ష్‌దీప్ వేసుకున్నాడు. మొత్తంగా 9.2 ఓవర్లలో 44 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఒక సిక్సర్‌తో మొదలైన అతడి బౌలింగ్.. మూడు వికెట్లతో ముగియడం విశేషం.ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు సమష్టిగా రాణించారు. అర్ష్‌దీప్ సింగ్ నాలుగు వికెట్లు పడగొట్టగా, గుర్నూర్ మూడు వికెట్లు తీశాడు. అన్షుల్ కాంబోజ్ 10 సాధించాడు. దీంతో న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకే ఆలౌటైంది. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా నిర్ణయించారు. విరాట్ కోహ్లీ 74 పరుగులతో రాణించడంతో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. ఐదు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యం సాధించింది. ఈ మ్యాచ్‌లో కు

కేవలం 1 రూపాయికే 24 రోజుల వ్యాలిడిటీ.. బీఎస్ఎన్ఎల్ మతిపోగొట్టే ప్లాన్..!



: ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ కేవలం 1 రూపాయికే 24 రోజుల ప్లాన్‌ను అందిస్తోంది. అయితే, మీరు ఈ ప్లాన్‌ను (బీఎస్ఎన్ఎల్ ఆఫర్) తీసుకోవాలనుకుంటే ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదు. ఎందుకంటే ఈ ఆఫర్ దీపావళి తర్వాత నవంబర్ 9న ముగుస్తుంది. అందుకే మీరు ఆలస్యం చేస్తే, ఈ అవకాశాన్ని కోల్పోతారు. ఈ ప్లాన్‌లో మీకు లభించే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకోండి. ఈ పథకం ఎవరి కోసం? ఈ స్కీమ్ బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ఆఫర్‌గా తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఇది కేవలం 1 రూపాయికే అందిస్తున్నప్పటికీ, ఇతర నెట్‌వర్క్‌ల నుండి బీఎస్ఎన్ఎల్‌కు వచ్చే వినియోగదారులు మాత్రమే దీని ప్రయోజనాన్ని పొందగలరు. అంటే, ఎవరైనా ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ వాడుతున్నట్లయితే వారు ఈ ప్రయోజనాన్ని పొందలేరు. కొత్త వినియోగదారులకు మాత్రమే.ఈ పథకం ఎవరి కోసం? ఈ స్కీమ్ బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ఆఫర్‌గా తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఇది కేవలం 1 రూపాయికే అందిస్తున్నప్పటికీ, ఇతర నెట్‌వర్క్‌ల నుండి బీఎస్ఎన్ఎల్‌కు వచ్చే వినియోగదారులు మాత్రమే దీని ప్రయోజనాన్ని పొందగలరు. అంటే, ఎవరైనా ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ వాడుతున్నట్లయితే వారు ఈ ప్రయోజనాన్ని పొందలేరు. కొత్త వినియోగదారులకు మాత్రమే. మీకు ఏ ప్రయోజనాలు లభిస్తాయి? ఒక రూపాయి ప్లాన్‌లో మీకు 24 రోజుల సర్వీస్ పీరియడ్ లభిస్తుంది. మీరు దేశవ్యాప్తంగా మీకు కావలసినన్ని కాల్స్ కూడా చేసుకోవచ్చు. ఈ ప్లాన్‌లో మీకు ఫ్రీ రోమింగ్ లభిస్తుంది. అంతేకాదు మీకు రోజుకు 100 గామీల ప్రయోజనం కూడా ఉంటుంది. అన్నింటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఒక రూపాయికి కస్టమర్‌కు రోజుకు 1 +దీ డేటా లభిస్తుంది. మీరు మరిన్ని ప్రయోజనాలు పొందాలనుకుంటే దీనికి ఇతర ప్లాన్‌లను కూడా జోడించుకోవచ్చు. దీమీ వద్ద ఒక గొప్ప ప్లాన్: ఈసారి ప్రభుత్వ రంగ సంస్థ అయిన దీమీ తన పోటీ టెలికాం

: ఆస్ట్రేలియా ఆధిపత్యానికి చెక్.. ర్యాంకింగ్స్‌లో దుమ్ములేపిన సౌతాఫ్రికా



టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యానికి సౌతాఫ్రికా బ్రేక్ వేసింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో కంగారూలను 176 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఒక దశలో మ్యాచ్‌పై పూర్తి పట్టుతో కనిపించిన ఆస్ట్రేలియాకు సౌతాఫ్రికా బౌలర్లు ఊహించని షాక్ ఇచ్చారు. 288 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఆసీస్ కేవలం 111 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను సౌతాఫ్రికా 2-1తో కైవసం చేసుకుంది. అంతేకాదు, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కూడా దక్కించుకుంది.2018 నాటి వివాదాస్పద మైదానంలో చారిత్రక విజయంఈ మ్యాచ్‌కు న్యూలాండ్స్ మైదానం మరో ప్రత్యేకతను తీసుకొచ్చింది. 2018లో ఇదే వేదికపై ఆస్ట్రేలియా జట్టుకు సంబంధించిన బాల్ ట్యాంపరింగ్ వివాదం ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. ఆ ఘటన తర్వాత దాదాపు ఎనిమిదేళ్లకు ఇరు జట్లు మళ్లీ ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడాయి. ఈసారి మాత్రం ఆస్ట్రేలియాకు చేదు అనుభవం ఎదురైంది. నిర్ణయాత్మక మూడో టెస్టులో సౌతాఫ్రికా చివరి రోజు అద్భుతంగా పోరాడి మ్యాచ్‌ను తనవైపు తిప్పుకుంది. దీంతో సిరీస్‌తో పాటు టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 స్థానాన్ని కూడా అందుకుంది.111 పరుగులకే కంగారూల ప్యాకప్288 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. మాట్ రెన్షా పరుగుల ఖాతా తెరవకుండానే రబాడ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. మార్నస్ లబుషేన్ 4, ట్రావిస్ హెడ్ 14, జోష్ ఇంగ్లిస్ 4, అలెక్స్ క్యారీ 2 పరుగులకే అవుటయ్యారు. కూపర్ కొన్నోలీ, మిచెల్ స్టార్క్ డకౌట్ అయ్యారు. దీంతో ఆసీస్ ఓటమి దిశగా సాగింది. కామెరాన్ గ్రీన్ 27 పరుగులు, కెప్టెన్ పాట్ కమిన్స్ 11 పరుగులు చేశారు. నాథన్ లయన్ 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు.

హార్మర్ స్పిన్‌కు ఆసీస్ బ్యాటర్లు బోల్తా సౌతాఫ్రికా విజయంలో సైమన్ హార్మర్ కీలక పాత్ర పోషించాడు. తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బంది పెట్టి 21.1 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. కగిసో రబాడ మూడు వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని వేగవంతం చేశాడు. చివరికి

క్రెడిట్ కార్డుతో దీపావళి షాపింగ్ చేస్తున్నారా



దేశంలోని ప్రజలందరూ జరుపుకునే అతి పెద్ద పండుగ దీపావళి. ఈ పండక్కి చాలామంది షాపింగ్ చేస్తూ ఉంటారు. ఇంట్లోకి అవసరమయ్యే వస్తువులతో పాటు మొబైల్స్, దుస్తులు లాంటి వాటిని కొనుగోలు చేస్తుంటారు. అయితే పండుగ సందర్భంగా వివిధ సంస్థలు ఈఎంఐ ఆఫర్లను అందిస్తుంటాయి. వీటి మాయలో పడి చాలామంది ఎక్కువ ఖర్చు చేయడం, అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేయడం వల్ల నష్టపోయే అవకాశం ఉంది. ఈఎంఐలు కట్టలేక తర్వాత ఇబ్బందులు పడే ఛాన్స్ ఉంటుంది.క్రెడిట్ కార్డుల ఈఎంఐలు, బై నవ్.. పే లేటర్ లాంటి ఆఫర్లు, పర్సనల్ లోన్లు, క్రెడిట్ లైన్లు వంటి మార్గాల ద్వారా మీరు పండక్కి షాపింగ్ చేస్తుంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల మీ నెలవారీ బడ్జెట్‌పై ప్రభావితం చూపుతుంది. దీని వల్ల అప్పులు పెరిగిపోవడం వల్ల కుటుంబ బడ్జెట్‌పై కూడా ఒత్తిడి పెరుగుతుంది. మీరు ఖర్చు పెట్టేముందు ఆర్థిక బాధ్యతలను గుర్తు చేసుకోవడం మంచిది.తక్కువ వడ్డీ రేటు ఉంది కదా పర్సనల్ లోన్, క్రెడిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేయకండి. ప్రాసెసింగ్ ఫీజులు, జప్తు ఛార్జీలు, జీఎస్టీ, తిరిగి చెల్లించే కాలపరిమితులు వంటి వాటిని చెక్ చేయండి. ఈ ఛార్జీలు మీ రుణాలను మరింత పెంచుతాయి. అలాగే ఇప్పటికే ఉన్న ఈఎంఐలు, నెలవారీ ఖర్చులను లెక్క వేసుకోండి. ఫోన్, ఇతర అవసరాల కోసం మీరు చేసే ఖర్చులన్నీ కలిపితే పెద్దగా అనిపించవచ్చు.యుటిలిటీ బిల్లులు, బీమా ప్రీమియంలు, ప్రస్తుత అప్పులు వంటి వాటిని పరిగణలోకి తీసుకోండి. షాపింగ్ చేసేటప్పుడు మీకు తక్షణం రుణం అందుతుందంటే.. క్రెడిట్ లభ్యత ఉందని పొరపాటు పడవద్దు. మీరు సౌకర్యవంతంగా తిరిగి చెల్లించగలిగే సామర్థ్యాన్ని అంచనా వేసుకోండి. ఏఐ ఆధారిత పేరోల్, ఫ్లాట్ ఫామ్స్ వంటి వాటిల్లో మీరు చెల్లించకలిగే సామర్థ్యాన్ని అంచనా వేసుకోండి.యుటిలిటీ బిల్లులు, బీమా ప్రీమియంలు, ప్రస్తుత అప్పులు వంటి వాటిని పరిగణలోకి తీసుకోండి. షాపింగ్ చేసేటప్పుడు మీకు తక్షణం రుణం అందుతుందంటే.. క్రెడిట్ లభ్యత ఉందని పొరపాటు పడవద్దు. మీరు సౌకర్యవంతంగా తిరిగి చెల్లించగలిగే సామర్థ్యాన్ని అంచనా వేసుకోండి. ఏఐ ఆధారిత పేరోల్, ఫ్లాట్ ఫామ్స్ వంటి వాటిల్లో మీరు చెల్లించకలిగే సామర్థ్యాన్ని అంచనా వేసుకోండి.పండుగ షాపింగ్ ఒక్కరోజులో పూర్తవుతుంది. కానీ ఈఎంఐ చెల్లింపులు కొన్ని నెలలపాటు కొనసాగుతాయి. తాత్కాలిక ఉత్సాహం కోసం దీర్ఘకాలిక ఆర్థిక ప్రాధాన్యతలకు భగం కలగకుండా చూసుకోండి. మీ పెట్టుబడులు, అత్యవరస నిధి హరించకుండా జాగ్రత్త పడండి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టపోకుండా ఉంటారు.

కోహ్లీ, రోహిత్ కానే కాదు.. రికార్డులే అతడి బ్రాండ్.. రహానే ఆసక్తికర కామెంట్స్..!



భారత క్రికెట్‌లో కొత్త తరం నాయకుడిగా ఎదుగుతున్న శుభ్‌మన్ గిల్ తన ఆటతో పాటు కెప్టెన్సీలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. జట్టుకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అతడి బ్యాటింగ్ జోరు తగ్గలేదు. తాజాగా మాజీ భారత కెప్టెన్ అజింక్య రహానే గిల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి కాకుండా గిల్ ప్రదర్శనను ప్రత్యేకంగా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది.తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన రహానే.. గిల్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని పేర్కొన్నాడు. అతడి రికార్డులు ఎన్నో విషయాలను చెబుతున్నాయని ప్రశంసించాడు. ముఖ్యంగా గిల్‌లో తనకు బాగా నచ్చేది ఆత్మవిశ్వాసమని వెల్లడిం చాడు. మైదానంలోకి అడుగుపెట్టే విధానం, ఆటపై చూపించే ఉద్దేశం, ప్రతి పరిస్థితిలోనూ ధైర్యంగా ఆడే తీరు ప్రత్యేకమని చెప్పాడు.

ఫామ్ ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఒక మ్యాచ్‌లో పరుగులు చేసిన ఆటగాడు మరో మ్యాచ్‌లో విఫలమయ్యే అవకాశం ఉంటుందని రహానే అభిప్రాయపడ్డాడు. అయితే గిల్‌లో ఉన్న ఆత్మవిశ్వాసం అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోందని తెలిపాడు.223 పరుగులతో ప్రపంచ రికార్డు!గిల్ ఇటీవల సాధించిన కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు అతడి ప్రతిభకు నిదర్శనం. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో భారీ లక్ష్య ఛేదన సందర్భంగా అజేయంగా 133 బంతుల్లో 223 పరుగులు చేశాడు. కేవలం 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసి పురుషుల వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ రికార్డు సృష్టించాడు. వన్డేల్లో కెప్టెన్‌గా అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు.

ఇంగ్లండ్‌పై టెస్టుల్లోనూ విధ్వంసం!

టెస్ట్ క్రికెట్‌లోనూ గిల్ తన సత్తా చాటాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ 161 పరుగులతో సెంచరీ సాధించాడు. ఒకే టెస్టులో కెప్టెన్‌గా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు బాదడం అతడి ప్రత్యేక ప్రదర్శనగా నిలిచింది.

కెప్టెన్‌గా కూడా మెరుగవుతున్నాడు!

గిల్‌లో రహానే గుర్తించిన మరో ముఖ్యమైన లక్షణం నాయకత్వం. ఆటగాళ్లను సమర్థంగా నిర్వహించడం, బౌలర్లను సరైన సమయంలో మార్చడం, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం అతడిలో కనిపిస్తున్నాయని ప్రశంసించాడు. ప్రతి సిరీస్‌తో కెప్టెన్‌గా గిల్ మరింత పరిణతి సాధిస్తున్నాడని పేర్కొన్నాడు.చివరిగా..బ్యాటింగ్‌లో పరుగుల వరద పారిస్తూ, కెప్టెన్సీలోనూ తనదైన ముద్ర వేస్తున్న గిల్‌పై రహానే ప్రశంసలు అతడి

మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..



నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది.

మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా?

మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా ఉపయోగించుకోవచ్చు.పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన నిబంధనలు

చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



రామాయణపై రాజమౌళి రివ్యూ.. ఆ హీరో అద్భుతంగా నటించాడంటూ జక్కన్న ప్రశంసలు

భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై సరికొత్తగా ఆవిష్కరించిన చిత్రం 'రామాయణ: పార్ట్ 1'. భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో రూపొందిన ఈ సినిమా నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, కన్నడ స్టార్ యశ్ రావణుడిగా, టాలీవుడ్ నటి సాయిపల్లవి సీతాదేవిగా నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఈ నేపథ్యంలో సినిమాను వీక్షించిన దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి తన అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సినిమాలో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయని రాజమౌళి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భారతీయ ఇతిహాసాన్ని ఇంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకురావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతి సన్నివేశంలోనూ చిత్రబృందం పడిన కష్టం కనిపిస్తోందని ప్రశంసించారు.

ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్ నటన తనను ప్రత్యేకంగా ఆకట్టుకుందని రాజమౌళి తెలిపారు. ముఖ్యంగా వనవాస ఘట్టం ప్రారంభమైన తర్వాత రాముడి పాత్రలో రణ్‌బీర్ చూపించిన ప్రశాంతత, గంభీరత అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. పాత్రకు అవసరమైన హుందాతనాన్ని ఆయన చక్కగా ప్రదర్శించారని అభిప్రాయపడ్డారు. కేజీఎఫ్ సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న యశ్.. ఈ చిత్రంలో రావణుడి పాత్రలో కనిపించారు. ఆయన తెరపై కనిపించిన ప్రతిసారీ బలమైన ప్రభావం చూపించారని రాజమౌళి ప్రశంసించారు. రావణుడి పాత్రకు కావాల్సిన భయంకరమైన రూపాన్ని, గంభీరమైన వ్యక్తిత్వాన్ని యశ్ అద్భుతంగా ఆవిష్కరించారని పేర్కొన్నారు. సీతాదేవి పాత్రలో సాయిపల్లవి నటన కూడా రాజమౌళిని ఆకట్టుకుంది. సహజమైన అభినయంతో పాటు పాత్రకు అవసరమైన గౌరవం, హుందాతనాన్ని ఆమె తెరపై చూపించారని ప్రశంసించారు. రణ్‌బీర్, యశ్‌లతో పాటు సాయిపల్లవి కూడా తన పాత్రకు పూర్తి న్యాయం చేశారని అభిప్రాయపడ్డారు.సినిమాలోని ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ ఘట్టాలద్దారు.సినిమాలోని ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ ఘట్టాలు అత్యద్భుతంగా ఉన్నాయని రాజమౌళి తన స్పందనలో పేర్కొన్నారు. ముఖ్యంగా చివరి భాగంలోని సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉన్నాయని తెలిపారు. సినిమా మొత్తాన్ని ఎంతో ఆస్వాదించానని వెల్లడించారు. ఇంతటి భారీ ప్రాజెక్టును అద్భుతమైన దృశ్యరూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితేశ్ తివారీతో పాటు చిత్రబృందం మొత్తానికి రాజమౌళి అభినందనలు తెలిపారు. ఆయన నుంచి వచ్చిన ప్రశంసలతో 'రామాయణ: పార్ట్ 1' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.ఎ అత్యద్భుతంగా ఉన్నాయని రాజమౌళి తన స్పందనలో పేర్కొన్నారు. ముఖ్యంగా చివరి భాగంలోని సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉన్నాయని తెలిపారు. సినిమా మొత్తాన్ని ఎంతో ఆస్వాదించానని వెల్లడించారు. ఇంతటి భారీ ప్రాజెక్టును అద్భుతమైన దృశ్యరూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితేశ్ తివారీతో పాటు చిత్రబృందం మొత్తానికి రాజమౌళి అభినందనలు తెలిపారు. ఆయన నుంచి వచ్చిన ప్రశంసలతో 'రామాయణ: పార్ట్ 1' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.



తెలుగులో ఆ హీరో అంటే పిచ్చి ఇష్టం..

ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతూ నేషనల్ క్రష్‌గా మారిన కథానాయిక రుక్మిణి వసంత్. కన్నడ ఇండస్ట్రీ ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఈ బెంగుళూరు భామ, తక్కువ సమయంలోనే తన అందం, అద్భుతమైన అభినయంతో విశేష గుర్తింపు తెచ్చుకుంది. రక్షిత్ శెట్టి సరసన నటించిన 'సప్త సాగరదాచే ఎల్లో' (తెలుగులో 'సప్త సాగరాలు దాటి') చిత్రంలో ప్రియ పాత్రతో ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుని సౌత్ ఇండియా మొత్తం మార్మోగిపోయే క్రేజ్ సంపాదించుకుంది.ఇటీవల కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ చిత్రం 'కాంతార చాప్టర్ 1' లో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది రుక్మిణి. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకులు, విమర్శకుల నుంచి విశేష ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస భారీ ఆఫర్లతో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్'లో నటిస్తూ టాలీవుడ్‌లో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ఇటీవల కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ చిత్రం 'కాంతార చాప్టర్ 1' లో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది రుక్మిణి. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకులు, విమర్శకుల నుంచి విశేష ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస భారీ ఆఫర్లతో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్'లో నటిస్తూ టాలీవుడ్‌లో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ఈ క్రమంలోనే రుక్మిణి వసంత్ ఒక ఇంటర్వ్యూలో టాలీవుడ్ స్టార్ హీరోలపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. "తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మీకు ఇష్టమైన హీరో ఎవరు? ఎవరితో కలసి జోడీ కట్టాలని ఉంది?" అని ప్రశ్నించగా.. రుక్మిణి ఏమాత్రం సందేహించకుండా తన మనసులోని మాటను బయటపెట్టారు.ఈ క్రమంలోనే రుక్మిణి వసంత్ ఒక ఇంటర్వ్యూలో టాలీవుడ్ స్టార్ హీరోలపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. "తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మీకు ఇష్టమైన హీరో ఎవరు? ఎవరితో కలసి జోడీ కట్టాలని ఉంది?" అని ప్రశ్నించగా.. రుక్మిణి ఏమాత్రం సందేహించకుండా తన మనసులోని మాటను బయటపెట్టారు.తెలుగులో తనకు న్యాచురల్ స్టార్ నాని అంటే ఎంతో ఇష్టమని వెల్లడించారు. నాని నటన చాలా సహజంగా ఉంటుందని, ఆయన చేసే వైవిధ్యమైన పాత్రలు, పండించే భావోద్వేగాలు తనను ఎంతగానో ఆకట్టుకుంటాయని చెప్పారు. ఆయన సరసన ఒక్క సినిమాలోనైనా నటించి స్క్రీన్ షేర్ చేసుకోవాలనేది తన కోరిక అని రుక్మిణి వసంత్ తెలిపారు. ప్రస్తుతం రుక్మిణి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.తెలుగులో తనకు న్యాచురల్ స్టార్ నాని అంటే ఎంతో ఇష్టమని వెల్లడించారు. నాని నటన చాలా సహజంగా ఉంటుందని, ఆయన చేసే వైవిధ్యమైన పాత్రలు, పండించే భావోద్వేగాలు తనను ఎంతగానో ఆకట్టుకుంటాయని చెప్పారు.





రామాయణం చివర్లో హనుమాన్ ఎంట్రీ.. హనుమంతుడి సీన్ అదిరిపోయింది.

బాక్సాఫీస్ వద్ద అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'రామాయణం పార్ట్ 1'. తాజాగా నవంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా థియేటర్లలో విడుదలైంది. డైరెక్టర్ నితీశ్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి, యశ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంపై ముందు నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయింది. ఉదయం నుంచి ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వస్తుంది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన క్లైమాక్స్, పోస్ట్ క్రెడిట్ సీన్‌కు సంబంధించిన కీలక వివరాలు నెట్టింట లీక్ కావడంతో సోషల్ మీడియాలో ఒక్కసారిగా రచ్చ మొదలైంది.రావణుడిచే సీత అపహరణ , ఆమెను రక్షించే ప్రయత్నంలో జటాయువు తన ప్రాణాలను త్యాగం చేసి విషాదకరంగా మరణించడంతో కథ ఒక భావోద్వేగ మలుపు తీసుకుంటుంది. ఈ సంఘటనలతో తీవ్రంగా కలత చెందిన శ్రీరాముడు, సీతను రక్షించడానికి ప్రతిజ్ఞ చేస్తాడు. ఆయన సంకల్పం ఒక గొప్ప ప్రయాణానికి నాంది పలుకుతుంది, అది చివరికి రావణుడితో జరిగే ఒక మహా సంగ్రామానికి దారితీస్తుంది. సినిమా ముగింపు దశకు చేరుకుంటుండగా, ప్రధాన తారాగణం, సాంకేతిక నిపుణుల పేర్లు కనిపిస్తాయి. ఇదంతా పక్కన పెడితే అదే సమయంలో హనుమంతుడి ఎంట్రీ సీన్ చూపించారు. అందులో సన్నీ డియోల్ ముఖం చూపించలేదు.. కానీ ఆయన భారీ శారీరక రూపాన్ని అద్భుతమైన విజువల్ ద్వారా చూపించారు. దీంతో ఒక్కసారిగా రామాయణం పార్ట్ 2 పై మరింత అంచనాలు పెరిగాయి.ఈ చిత్రంలో పవర్‌ఫుల్ అంజనేయ స్వామి లేదా హనుమంతుడి పాత్రలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో సన్నీ డియోల్ నటిస్తున్న విషయం తెలిసిందే. సినిమా ముగింపు దశలో.. సరిగ్గా ఎండ్ క్రెడిట్స్ పడే సమయంలో హనుమంతుడి పాత్రను పరిచయం చేసే సన్నీ డియోల్ ఎంట్రీ సీన్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. బ్యాక్‌గ్రౌండ్‌లో హనుమాన్ చాలీసా మ్రోగుతుండగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా గాల్లోకి ఎగురుతూ, అమితమైన బలాన్ని ప్రదర్శించే దృశ్యం ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించేలా



భోజనం చేస్తుంటే ప్రొడక్షన్ బాయ్ వచ్చి అవమానించాడు..

టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల తన సినీ ప్రస్థానంలోని కొన్ని ఆసక్తికరమైన, కొన్ని షాకింగ్ విషయాలను ఇటీవల పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన తన తొలిరోజు షూటింగ్‌లో ఎదుర్కొన్న అవమానకరమైన సంఘటనను, మహేష్ బాబు పోకిరి సినిమాలో అవకాశం కోల్పోయిన వైనాన్ని వెల్లడించారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, తన నటన జీవితపు తొలిరోజున ఒక ప్రొడక్షన్ బాయ్ తనను అత్యంత అవమానకరంగా మాట్లాడినట్లు గుర్తు చేసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో, తాను చేతులు కడుక్కుంటుండగా, ఆ ప్రొడక్షన్ బాయ్ "హేయ్, బుద్ధుందా లేదా? నువ్వు ఇక్కడ కూర్చున్నావేంటి? పో ఎహే లే" అని అరిచినట్లు తెలిపారు. అప్పటికి హాస్య నటుడు ఏవిఎస్ కూడా సినీ పరిశ్రమకు కొత్త కావడంతో, ఈ సంఘటనపై ఆయన కూడా ఏమీ మాట్లాడలేకపోయారని రాజీవ్ చెప్పారు. ఈ అనుభవం నటుడిగా తన మొదటిరోజు తనకు ఎదురైన ఒక చేదు జ్ఞాపకమని వివరించారు. అంతేకాకుండా, మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాలో అజయ్ పోషించిన కీలక పాత్రకు తాను మొదట ఎంపికైనట్లు రాజీవ్ కనకాల తెలిపారు. ఈ విషయం తనకు ఇటీవల సోషల్ మీడియా ద్వారానే తెలిసిందని పేర్కొన్నారు. గతంలో తను నటించిన అమ్మాయి బాగుంది సినిమాలో తన పాత్ర మరణించినందున, పోకిరిలో మళ్ళీ అలాంటి పాత్రను చేయకూడదని మహేష్ బాబు స్వయంగా సూచించారని, దీంతో అజయ్‌కు ఆ అవకాశం



అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే నా ఇన్‌స్టాగ్రామ్‌లో మెసేజ్ చేయండి

ప్రముఖ నటి రేఖ వేదవ్యాస్ ఓ కార్యక్రమంలో తన వ్యక్తిగత జీవితం, వివాహం, ప్రేమ సంబంధాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా పంచుకున్నారు. తాను ఇప్పటికీ సింగిల్ గానే ఉన్నానని, మంచి జీవిత భాగస్వామి కోసం ఎదురుచూస్తున్నానని ఆమె వెల్లడించారు. బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌తో పోలుస్తూ, తామిద్దరమే సింగిల్ గా మిగిలిపోతామేమో అని సరదాగా వ్యాఖ్యానించారు. తనకు కొన్ని కోట్ల మంది అభిమానులు ఉన్నా, మంచి అబ్బాయి దొరకడం కష్టంగా మారిందని పేర్కొన్నారు.తనకు రాబోయే భర్త ఎలా ఉండాలి అనే దానిపై పెద్ద ప్లానింగ్ ఏమీ లేదని రేఖ తెలిపారు. చిన్నతనంలో వంద పాయింట్లతో కూడిన లిస్ట్ ఉండేదని, ఇప్పుడు అవేమీ లేవని అన్నారు. తన జీవిత భాగస్వామి జెన్యూన్ గా, మంచి వ్యక్తి అయి ఉండాలని, తనను ప్రేమించేవాడై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. బాహ్య సౌందర్యం లేదా ఎత్తు, రంగు వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వనని, అవి శాశ్వతం కావని స్పష్టం చేశారు. హార్ట్ పర్మనెంట్ అని, గుణానికే తాను విలువ ఇస్తానని అన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఐడి "ఆనందం రేఖ" అని, సీరియస్‌గా సంబంధం కోరుకునే వారు డీఎం చేయవచ్చని సరదాగా సూచించారు.

తనకు రాబోయే భర్త ఎలా ఉండాలి అనే దానిపై పెద్ద ప్లానింగ్ ఏమీ లేదని రేఖ తెలిపారు. చిన్నతనంలో వంద పాయింట్లతో కూడిన లిస్ట్ ఉండేదని, ఇప్పుడు అవేమీ లేవని అన్నారు. తన జీవిత భాగస్వామి జెన్యూన్ గా, మంచి వ్యక్తి అయి ఉండాలని, తనను ప్రేమించేవాడై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. బాహ్య సౌందర్యం లేదా ఎత్తు, రంగు వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వనని, అవి శాశ్వతం కావని స్పష్టం చేశారు. హార్ట్ పర్మనెంట్ అని, గుణానికే తాను విలువ ఇస్తానని అన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఐడి "ఆనందం రేఖ" అని, సీరియస్‌గా సంబంధం కోరుకునే వారు డీఎం చేయవచ్చని సరదాగా సూచించారు.ప్రేమ అనే భావనపై తనకున్న లోతైన అవగాహనను రేఖ వేదవ్యాస్ వివరించారు. టీనేజ్ లవ్, క్రష్, ఇన్ఫాచ్యుయేషన్, అబ్సెషన్, నిజమైన ప్రేమ మధ్య ఉన్న తేడాలను స్పష్టంగా చెప్పారు. క్రష్ : ఇది ఒక వ్యక్తిపై తాత్కాలిక ఆకర్షణ అని, తనకిష్టమైన నటుడిపై లేదా కాలేజీలో ఒక వ్యక్తిపై ఉండే సాధారణ భావన అని పేర్కొన్నారు.ఇన్ఫాచ్యుయేషన్ : ఇది క్రష్ కంటే ఒక అడుగు ముందుందని, తను నాకు బాయ్‌ఫ్రెండ్ అయితే బాగుండు అనే ఆలోచన అని తెలిపారు. అలాగే అబ్సెషన్: ఇది చాలా ప్రమాదకరమని, ఒక వ్యక్తి నాకు కావాల్సిందే లేదంటే అది ఈగోగా మారుతుందని చెప్పారు.ప్రేమ అనే భావనపై తనకున్న లోతైన అవగాహనను రేఖ వేదవ్యాస్ వివరించారు. టీనేజ్ లవ్, క్రష్, ఇన్ఫాచ్యుయేషన్, అబ్సెషన్, నిజమైన ప్రేమ మధ్య ఉన్న తేడాలను స్పష్టంగా చెప్పారు. క్రష్ : ఇది ఒక వ్యక్తిపై తాత్కాలిక ఆకర్షణ అని, తనకిష్టమైన నటుడిపై లేదా కాలేజీలో ఒక వ్యక్తిపై ఉండే సాధారణ భావన అని పేర్కొన్నారు.ఇన్ఫాచ్యుయేషన్ : ఇది క్రష్ కంటే ఒక అడుగు ముందుందని, తను నాకు బాయ్‌ఫ్రెండ్ అయితే బాగుండు అనే ఆలోచన అని తెలిపారు. అలాగే అబ్సెషన్: ఇది చాలా ప్రమాదకరమని, ఒక వ్యక్తి నాకు కావాల్సిందే లేదంటే అది ఈగోగా మారుతుందని చెప్పారు.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224